ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 10, నవంబర్ 2024 16 పేజీలు



## రేఖపల్లిలో ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టులు మృతి

వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజి డిఐజీ సుందర్ రాజ్

16వ పేజీలో...



# సమగ్ర ఇంటింటి సర్వే.. పకడ్బందీగా చేపట్టాలి



16లో..

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి

కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయం నుండి సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మం బ్యూరో నవంబర్ 9, ప్రభాత వార్త : హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమగ్ర కుటుంబ సర్వే నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉపముఖ్యమంత్రి, సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

# చివరి గింజ వరకూ.. కొంటాం..

మద్దతు ధర ఇస్తాం...

రైతులు అధైర్య పడొద్దు

డిసెంబర్‌లోగా పెండింగ్ రూ.13 వేల కోట్ల రుణమాఫీ

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, నవంబర్ 9 (ప్రభాతవార్త) : రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను శనివారం అందజేశారు.

8వ పేజీలో...



## చెత్త బండి క్రమం తప్పకుండా వస్తుందా

తడి, పొడి చెత్త ఇంటి వద్ద విడివిడిగా అందించాలి

ప్రణాళిక ప్రకారం పనిచేస్తే మెరుగైన పారిశుధ్య నిర్వహణ

ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేలా పటిష్ట చర్యలు : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



8వ పేజీలో...

## ఖమ్మంలో సీఎం రేవంత్‌రెడ్డిపై.. పోలీసులకు ఫిర్యాదు

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు తాత మధు ఫిర్యాదు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్‌కు చెందిన నేతలు శనివారం ఖమ్మం రెండో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై అనుచి తమైన అవమానకరమైన అభ్యంతర వ్యాఖ్యలు చేశారంటూ ఖమ్మం రెండో టౌన్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధు ఫిర్యాదు చేశారు.



16లో..



# కలెక్టర్లు ఎన్యుమలేటర్‌లతో విస్తృతంగా మాట్లాడాలి

**- మంత్రులు, ఎమ్మెల్యేల కు సమాచారం ఇవ్వండి**

**- దేశం మొత్తం తెలంగాణను గమనిస్తుంది**

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 9 – ప్రభాతవార్త:**

హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఏనుమరెటర్లతో విస్తృతంగా మాట్లాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి పాల్గొన్నారు. నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతుంటాయి, కలెక్టర్లు ఎనుమరెటర్ ల తో ఎప్పటికప్పుడు మాట్లాడితే ప్రజల సందేహాలు ఏంటో వెను వెంటనే తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల సందేహాలను కలెక్టర్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజల అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువ సార్లు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా పెద్ద కార్యక్రమం, ఇలాంటి కార్యక్రమాన్ని ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. కృష్ణనీర్ పకడ్బందీగా రూపొందించారు, ఎనిమరేటర్లకు బాగా శిక్షణ ఇచ్చారు, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం ఇది.. మనం చూపే నిబద్ధతపైనే ఈ సర్వే విజయవంతం అవడం ఆధారపడి ఉంటుంది అన్నారు. యావత్ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కుటుంబ సర్వేను గమనిస్తుందని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే గొప్పగా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రతి చిన్న విషయం కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. సర్వేపై కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలోని అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ క్షేత్రస్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే లో భాగంగా ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి కుటుంబం యొక్క ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చెయ్యాలని ఆదేశించారు. సర్వేలో ప్రజల నుండి వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఎటువంటి పొరపాట్లుకి తాగు లేకుండానమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని గోప్యతగా ఉంచాలని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ సేకరించిన సమాచారం వారికి కేటాయించిన కేంద్రాల వద్ద డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా సమాచారాన్ని నిర్దిష్ట సమయంలో ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. సూపర్ వైజర్లు మధ్యాహ్నం నుంచి క్షేత్ర స్థాయిలో సర్వేను పర్యవేక్షించాలన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, భూమి, రుణాలు, వ్యవసాయం, స్థిరాస్తి, రేషన్ సహా పలు అంశాలపై ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన వివరాలు సేకరించిందన్నారు. సర్వే సమయంలో ఆధార్, ధరణి పాస్‌బుక్, పాన్, రేషన్ కార్డు, సెల్‌ఫోన్ నంబర్లు కూడా నమోదు చెయ్యాలి, కాబట్టి ఆయా పత్రాలు దగ్గర పెట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఒక్కో కుటుంబ వివరాల సేకరణకు పది ఇరవై నిమిషాలు పట్టే అవకాశం ఉన్నందున పత్రాలు దగ్గర పెట్టుకుంటే ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు వివరాలు చెప్పడం సులభం అవుతుందని, మొత్తం వివరాలు పూర్తయ్యాక తాను చెప్పిన వివరాలన్నీ నిజమేనని ప్రకటిస్తున్నట్లుగా కుటుంబ యజమాని సంతకం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో రమాదేవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోర్ సమాజ్ గర్వపడేలా వస్త్రాలంకరణ ఉండాలి

**మహబూబాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:**

బంజారులు గోర్ సమాజ్ గర్వపడేలా వస్త్రాలంకరణ ఉండాలని మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన హ్యాండీక్రాఫ్ట్ డ్రెస్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోర్ బంజారులు ఎన్నో సంవత్సరాల నుండి తాము ధరించాల్సిన దుస్తులను ధరించకుండా ఇతర దుస్తులు ధరించడంతో గోర్ సమాజాన్ని, గోర్ వస్త్రాలంకరణ మరుగణపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోర్ సమాజ్ గర్వపడేలా వాంకిడి, హౌస్లి, బలియ, కాళి, టోప్లి, కసె, గగ్రా, బుర్యా, టూక్రి, కాంచిలి, ఘగ్రో తదితర దుస్తులు ఈ దుకాణంలో లభిస్తాయని తెలిపారు. బంజారాల వైవిధ్యభరిత జీవన పోరాట ప్రస్థానాన్ని శ్రద్ధగా పరిశీలిస్తే భారత ఉపఖండానికి ఎంతటి ప్రాచీన చరిత్ర ఉందో బంజారాలకు కూడా అంతే ప్రాచుర్యం కలిగి ఉందన్నారు. ప్రాచీన బంజారాల ప్రకృతి ఆధారిత జీవనంలో బంజారాలుగా గుర్తించబడి, దేశ విదేశాలలో గోర్ బంజారా, గోర్ పరీవార్, గోర్‌భాయి, గోర్ సమాజ్, వ్యారాల్లు గోర్, జిప్సి బంజారా, రోమా బంజారా వంటి పేర్లతో పాటు బంజారుల సంచార జీవనంలో తమ జీవనోపాధికై అనుసరించిన పద్ధతుల ఆధారంగా బంజారా మూల పదానికి ముందు బడి బంజారా, బాజీగర్ బంజారా, కచ్కివాలే బంజారా, కంగ్సియ బంజారా, లంబాడిస్ బంజారా, ఉప కులాల వారు బాట్, డాడి, డప్డియా, దన్కుటే బంజారా అను పేర్లు వచ్చాయన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, సప్తమాతృ కలను హతిరాం బావాజి, శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్‌ను దేవతలుగా పూజిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు, టిఎస్‌టిఎఫ్ వ్యవస్థాక అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, సేవాలాల్ సేన సంయుక్త కార్యదర్శి లావుడ్య మనోహర్ చౌహన్, సురేష్, శ్రీను, బోడ లక్ష్మణ్‌నాయక్, మురళినాయక్ పాల్గొన్నారు.

## నేషనల్ లీగల్ సర్వీస్‌డే సందర్భంగా సైకిల్‌ర్యాలీ

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

**జనగామ టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త :**

నేషనల్ లీగల్ సర్వీస్‌డే సందర్భంగా శనివారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం జిల్లా కోర్టునుంచి బయలుదేరి రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, చౌరస్తా తిరిగి మరల కోర్టుకు సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మతోపాటు జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్‌సివిల్ జడ్జి సి.విక్రమ్, డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, ఏసీపీ కె.పార్థసారథి హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ మాట్లాడుతూ నవంబర్ 9 యొక్క ప్రత్యేకత గురించి వివరించారు. లీగల్ సర్వీస్ అథారిటీ పనులు పేదలకు ఉచితంగా న్యాయవాదిని ఇవ్వడం, లోక్ అదాలత్ నిర్వహించడం, మీడియేషన్ చేయడం, ర్యాగింగ్‌కుగురికాకుండా స్కూల్స్ అండ్‌కాలేజీలలో అవగాహన తీసుకరావడం, ఎస్సీ,ఎస్టీ, మూడు లక్షలకన్నా తక్కువ ఆదాయం ఉన్నవాళ్లకు మహిళలకు ఉచితంగా న్యాయవాదిని ఇవ్వడం ఇవే కాకుండా జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ రూపొందించిన స్కీంలు, విక్టిమ్ కాంపెన్సెషన్, అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్, లేబర్ వర్కర్లు, చైల్డ్ ప్రొటెక్షన్, పేదరిక నిర్మూలన, ట్రైబల్ రైట్స్, మొదలైనవి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రజలకు



కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్రరుషి, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం.రవీంద్ర, సైకిల్ అసోసియేషన్ పోచయ్య, న్యాయవాదులు, విద్యార్థులు, డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ స్టాఫన, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన సీఈవో



**పర్వతగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని అన్నారం గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లాపరిషత్ సీఈవో రామ్‌రెడ్డి, సీపీవో గోవిందరాజన్‌లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఎన్యూమరేటర్లు ప్రతి రోజు 10 నుండి 15 ఇళ్లు సర్వే చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఇంటికి సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే మడల ప్రత్యేకాధికారి నీరజ రావూరు గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామ్‌రెడ్డి, సీపీవో గోవిందరాజన్, మండల ప్రత్యేకాధికారి నీరజ, ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, ఆయా గ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలి



**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**కురవి, నవంబర్9, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన, సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కురవి మండలకేంద్రంతో పాటు మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే, స్పెసల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం కచ్చితమైన సమాచారం సేకరించాలని విదులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో 4మున్సిపాలిటిల పరిధిలోని 18మండలాల్లో సర్వే కోసం 1884మంది ఎన్యుమరేటర్స్, 186మంది సూపర్‌వైజర్స్, 18మండలాలకు జిల్లాస్థాయి అధికారులను నియమించి పారదర్శకంగా, వేగంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరుచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని మార్పులు,చేర్పుల కోసం పోలింగ్ కేంద్రాల్లో బూత్‌స్థాయి అధికారులు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపిడివో వీరబాబు ఉన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి

**- దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు- సీసీఐలో క్వింటా పత్తి ధర రూ.7521**

**- జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్- సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్**

*కొత్తగూడెం/సుజాతనగర్, - ప్రభాతవార్త:*

సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి ని విక్రయించాలని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ అన్నారు. శనివారం సుజాతనగర్ మండలంలోని దేగలమడుగు గ్రామంలో ఉన్న జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా





ఆయన కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. నిల్వ ఉన్న పత్తిలో తేమ శాతాన్ని స్వయంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతులు వద్ద పత్తి కొనుగోలు జరగాలని అన్నారు. సీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా తేమ శాతం 8 నుండి 12 మధ్యలో ఉండే విధంగా చూడాలని, రైతులు అలాంటి పత్తిని మార్కెట్కు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. మిల్లులోనికి పత్తి ప్రవేశం మొదలు తేమశాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రలతో కూడిన ఆధార్ అనుసంధానం, ఓటిపి విధానం తదితర అన్ని విషయాల్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎన్ని రోజుల్లో ఖాతాల్లో డబ్బు జమ అవుతున్నదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాట్సప్ చాట్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను రెండు పని దినాల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా, సీసీఐ కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్ళ విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో సీసీఐ అధికారులు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారి త్రినాథ్ బాబు,జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## సిపిఎం మానుకోట రూరల్ కార్యదర్శిగా రామ్మూర్తి

*మహబూబాబాద్ రూరల్,నవంబర్9,ప్రభాతవార్త:*



సిపిఐ(ఎం) మహబూబాబాద్ రూరల్ మండల కార్యదర్శిగా దుడ్డెల రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యలాపాలను రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో కృషిచేయాలని మహాసభ నిర్ణయించిందన్నారు. మండల నూతన కమిటీలో సభ్యులుగా కుర్ర మహేష్, జోగ్యనాయక్, చేపూరి గణేష్, వెలిశాల సుధాకర్, నాగెల్లి సురేష్, నర్సింహారావు, బ్రహ్మం, బాలునాయక్‌లు ఉన్నట్లు తెలిపారు. నూతన కమిటీకి సహకరించిన జిల్లా నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలి

**-సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్9,ప్రభాతవార్త:*



పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక రజకసంఘం భవనవీదిలోని అంగన్వాడి సెంటర్‌లో నిర్వహించిన వ్యాదినిరోదక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను శుభ్రంగా ఉంచాలని, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని చక్కగా ఉడికించి పెట్టాలని, ప్రతి రోజు గుడ్డు పెట్టాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పిల్లలకు అలవాటు చేయాలన్నారు. వ్యాదినిరోదక టీకాలు వేసే ముందు తల్లిదండ్రులకు చెప్పాలని అదేవిధంగా ఇంజక్షన్స్ పోలియో డ్రాప్స్ వేసిన అరగంట సేపు వారిని కూర్చొబెట్టి పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నప్పుడు ఇంటికి పంపించాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్‌ను కూడా శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఉమారాణి, అరుణ, ఆశాలు పద్మ, అంగన్వాడి టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సంగీతలక్ష్మి, ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని తిమ్మంపేట, మమ్మదాపురం, మల్లంపల్లి, శివాజీనగర్ గ్రామాల్లో శనివారం సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సర్వే వివరాలను సేకరించాలన్నారు. పూర్తి స్థాయిలో వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి రజిని తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎన్‌వోసీలపై నిఘా వర్గాల దృష్టి

**-వార్త కథనానికి స్పందన**

*చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త*

నకిలీ ఎన్‌వోసీ(నోడ్యూ సర్టిఫికెట్)ల తతంగంపై పోలీసు నిఘా వర్గాలు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రుణాల మంజూరిలో ఎన్‌వోసీల కలకలం అంటూ వార్త దినపత్రికలో శనివారం ప్రత్యేక కథనం వచ్చిన విషయం విధితమే. దీనిపై సంబంధిత పోలీసు, నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో యంత్రాంగం వెళ్లి వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. అసలు ఎన్‌వోసీలు ఎలా తయారు చేస్తున్నారు దీంట్లో సూత్రదారులు,పాత్రదారులు ఎవరు ఉంటారనే కోనంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో ఎన్‌వోసి కోసం ఎంత మేరకు డబ్బులు వసూలు చేస్తున్నారని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా ఈ నకిలీ ఎన్‌వోసీల వ్యవహారం మండలంలో చర్చనీయాంశంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేపై పోలీసుల దుశ్చర్య అమానుషం

*చెన్నారావుపేట,నవంబర్ 9, ప్రభాతవార్త*

హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసుల దుశ్చర్య అమానుషమని రెండవ విడత దళిత బంధు సాధనసమితి నర్సంపేట డివిజన్ నాయకులు సాదు నర్సింగరావు, నర్మెట సాంబయ్యలు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండవ విడత దళితబంధు లబ్ధిదారుల తరుపున పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే అరెస్టును ఖండిస్తున్నామన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం



*దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మైసంపల్లి గ్రామానికి చెందిన చెందిన మోహన్‌కి సీఎం రిలీఫ్‌ఫండ్ రూపాయలు 48000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు ఎంతో మేలు చేస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, బండి రాజమల్లు, కొత్తపల్లి తిరుపతి, బండారి ప్రకాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు



*దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త*

రైతులు ఆయిల్ ఫామ్‌సాగుతో అధిక దిగుబడులు వస్తాయని ఉద్యానవన శాఖాధికారి సంగీత లక్ష్మి అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో బుస్సారి బాబురావు ఆయిల్ ఫామ్ క్షేత్రంలో జిల్లా జనసేనా ఆధ్వర్యంలో రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా ఆయిల్‌ఫామ్‌సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయన్నారు. నూతనంగా వేసే రైతులు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాంచరణ్, ఆయిల్ ఇండ్రస్టీ జనరల్ మేనేజర్ సతీష్, నారాయన్, ఫీల్డ్ ఆఫీసర్ అనిల్‌కుమార్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,నవంబర్9,ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.50లక్షల చెక్కులను శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏటీప ఆవిర్భావ దినోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలో ఆ సంఘం నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఏటీఏ మండల అధ్యక్షుడు వాసం ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏటీఏ రాష్ట్ర కార్యదర్శి కారం గాంధీ, ఏటీఏ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ... ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ నవంబర్ 9,2012న స్థాపించినప్పటి నుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అసోసియేషన్ ముందుండి పోరాడిందని, పలు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీఏ జిల్లా కార్యదర్శి కొర్సా రామేష్, సోడి కృష్ణార్జునరావు, తుర్రం ప్రేమ్‌కుమార్, కుర్సం రాంబాబు, పాయం లక్ష్మయ్య, మచ్చా బాబూరావు, కుర్సం వినోద్, కల్లూరి కృష్ణ, భద్రమ్మ, ఏవీఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమం కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీఐ (ఎం.ఎల్)మాస్‌లైన్ ప్రజాపంథ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దుమ్ముగూడెం మండలం చిన్నఆర్లగూడెం గ్రామంలో ఆ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు సాయన్న ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రామిశెట్టి లక్ష్మీ, కన్నయ్య, రామలక్ష్మి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే "తెల్లం" ఇంట సమగ్ర కుటుంబ సర్వే

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనలో భాగంగా భద్రాచలం పట్టణ పరిధిలో నివసిస్తున్న స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఇంటికి సంబంధిత అధికారులు చేరుకుని సమగ్ర కుటుంబ వివరాల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. నియోజకవర్గ పరిధిలోని ప్రజలంతా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలని కోరారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగల్యపూజ, మాంగల్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## సమగ్ర కుటుంబసర్వేకు ప్రజలు సహకరించాలి

**-రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే) భద్రాచలంలోని వారి క్యాంపు కార్యాలయంలో , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సంబంధిత ఎన్యుమరైటర్లతో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పొదెం మాట్లాడుతూ ...ప్రగతి పదం, సకల జనహితం,మన ప్రజా ప్రభుత్వం అనే నానుడితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ప్రజలందరూ సానుకూలంగా హాజరై తప్పక వారి వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ తిరుపతి ఆదేశాల మేరకు శనివారం ఉదయం సీఐ రమేష్ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం బృందం భద్రాచలం గోదావరి బ్రిడ్జి వద్ద ఉన్న చెక్ పోస్ట్, అంబేద్కర్ సెంటర్, కూనవరం రోడ్డులోని ఆర్టీఏ కార్యాలయం వద్ద రూట్ వాచ్, వాహనాల తనిఖీలు నిర్వహించింది. ఎండు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులు మహమ్మద్ ఫజిల్ (కల్లూరు),వంగ అరవింద్ (మహబూబాబాద్), కోరి రోహన్ కాటేదాన్ (హైదరాబాద్),ఠాకూర్ విశ్వస్ కలిమెలా (మల్కనగిరి), నూర్ మహమ్మద్ (కడప)కు చెందిన వీరిని పట్టుకోవడం జరిగింది. వీరి వద్ద 25.22 కిలోల ఎండు గంజాయి,5 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం సిఐ రహీం మున్నీసా బేగంకు అప్పగించారు. ఈ తనిఖీలలో సిబ్బంది సుంకర రమేష్ సిఐ మరియు హెడ్ కానిస్టేబుల్స్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## హాస్టల్ వర్కర్ల పై వివక్షత తగదు

**-బకాయి వేతనాలు చెల్లించాలి**

**-ఆకలి కేక దీక్షలకు యుటిఎఫ్, ఐద్వా మద్దతు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



గిరిజన పిఎంహెచ్ హాస్టల్ వర్కర్లపై ప్రభుత్వం వివక్షత చూపించడం తగదని బకాయి వేతనాలు మొత్తం వెంటనే చెల్లించాలని యుటిఎఫ్‌జిల్లా నాయకులు విజయ్,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు డి.సీతలక్ష్మి డిమాండ్ చేశారు. పీఎంహెచ్ వర్కర్ల బకాయి వేతనాల కోసం ఐటిడిఏ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న ఆకలికేక రిలే నిరాహార దీక్షలకు యుటిఎఫ్ ,ఐద్వా సంఘాలు 3వరోజు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. 22 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని విమర్శించారు. 22 నెలలు వేతనాలు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రులు ప్రభుత్వ అధికారులు పని చేస్తున్నారా? అని ప్రశ్నించారు. హాస్టల్ వర్కర్ల కంటే మంత్రులు, ఎమ్మెల్యేలు పేదవాళ్ళా? అని నిలదీశారు.గిరిజన కార్మికులపట్ల ప్రభుత్వం వివక్షతను పాటించడం సరైనది కాదని నాయకులు పేర్కొన్నారు.వేతనాలు లేకుండా కార్మిక కుటుంబాలు ఎలా బయటకుతాయని ప్రశ్నించారు. ఉమ్మడిజిల్లాలోనే ఆర్థికమంత్రి సహా ముగ్గురు మంత్రులు వుండి కూడా వేతనాలు చెల్లించకుండా పస్తులుంచటం ప్రభుత్వ బాధ్యతారహిత్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. జూలై నెలనుండి ఆర్థిక శాఖలో పెండింగ్ లో వున్న వేతనాల చెక్కును వెంటనే పాస్ చేయించాలని డిమాండ్ చేశారు.పియంహెచ్ వర్కర్ల ఆకలిపోరాటానికి యుటియఫ్,ఐద్వా అండగా వుంటుందని తెలిపారు. దీక్షలకు మద్దతు తెలిపిన యుటియఫ్ బృందంలో నాయకులు మల్లెలసత్యనారాయణ,బాలు,రమేష్ చంద్, ఐద్వానాయకురాళ్ళు సున్నంగంగా,మచ్చా రమాదేవి,తదితరులువున్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి పద్మ,పట్టణ నాయకులు నాగరాజు,హాస్టల్ వర్కర్స్ నాయకులు సమ్మక్క,మానస,లక్ష్మి,భద్రమ్మ, తిరుపతమ్మ, పుల్లమ్మతదితరులు పాల్గొన్నారు.

## డా.అభయ కేసును సిబిఐ వెంటనే విచారణను పూర్తి చేయాలి

**-దోషులను నిర్ధారించి కఠినంగా శిక్షించాలని ఐద్వా మానహారం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ డాక్టర్ అభయ కేసులో నిందితులను వెంటనే నిర్ధారించి దోషులను కఠినంగా శిక్షించాలని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతలక్ష్మి మాట్లాడుతూ అభయ పోస్టుమార్టం నివేదిక ఒకరివల్ల జరిగిన విషయం కాదని స్పష్టంగా అర్థం అవుతున్న కోల్కత్తా పోలీసులు ఒక వ్యక్తిని మాత్రమే బాధ్యుడిని చేశారని ఆరోపించారు. డాక్టర్ అభయకు న్యాయం చేయాలని, వాస్తవాలను బయటికి తీసుకురావాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి నేరస్తులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు.మహిళల రక్షణకు అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు సంస్థలలో మహిళలకు రక్షణ కల్పించే చర్యలను చేపట్టాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు నాదెళ్ల లీలావతి,ఐద్వా పట్టణ ఆఫీస్ బ్యారెర్స్ జి.రాధా,కనక శ్రీ,సి. హెచ్. హైమావతి,రాధా,ముకమ్మ,ఎస్.కే.చోటమ్మ,కే రుక్మిణి,కే రమణ, బేగం ,డి నాగలక్ష్మి,పి. లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను సోలార్ ప్లాంట్ వైజ్ఞానిక సందర్శన కి తీసుకెళ్లిన సెక్రటరీ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*




సింగరేణి పాఠశాలల సందర్శనలో భాగంగా సింగరేణి కాలిరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ సింగరేణి కాలిరీస్ హై స్కూల్, భూపాలపల్లి పర్యటన లో ఉన్నారు. ఈ పర్యటనలో పాఠశాలను సందర్శించి పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సిబ్బంది అంతా కృషి చేయాలని కోరారు. భోదనా సిబ్బంది తమ యొక్క సబ్జెక్టు లలో పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపోందించుకోవాలని వీలు అయినంత వరకు నిత్య జీవితంలో విధానలా ద్వారా వివరిస్తే సులభంగా అర్థం అవుతుందని వివరించారు. 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు బౌతిక శాస్త్రం లో విద్యుత్ శక్తి ఉత్పదనకు సంబందించి ప్రత్యక్షంగా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుట కై భూపాలపల్లి లోని 10 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ కు విజ్ఞాన యాత్రకు తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా వివిధ రకాల కాలుష్యాలవల్ల భూతాపం పెరిగి వాతావరణ అసమతుల్యం ఏర్పడుతున్న తరుణం లో సాంప్రదాయేతర విద్యుత్ వనరుల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ సౌర శక్తి అనేది మనకు లభ్యం అయ్యే సాంప్రదాయేతర విద్యుత్ వనరులలో అత్యధిక వనరు అని విద్యార్థులకు తెలియజేశారు. సోలార్ ప్లాంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ ప్రవీణ్ గారు సోలార్ పలకల గురించి వాటి తయారీకి కావాల్సిన ఖనిజాల గురించి సోలార్ పవర్ ప్లాంట్ లో విద్యుత్ శక్తి ఏ విధంగా ఉత్పత్తి అవుతుందో ఉత్పత్తి అయిన విద్యుత్ గ్రిడ్స్ ద్వారా ఏ విధంగా పంపిణీ చేస్తారో వివరణాత్మకంగా, సాంకేతికంగా వివరించారు. ఈ యొక్క అధ్యయన యాత్ర మీద విద్యార్థులు తమ యొక్క సమీక్ష వ్యాసాన్ని రాసి ఇచ్చినట్లయితే రెండు ఉత్తమ వ్యాసాలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. ఒక బహుమతి తమ తరఫున కూడా ఇస్తామని సింగరేణి భూపాలపల్లి సోలార్ ప్లాంట్ నిర్వాహకులు అదా నీ సంస్థ వారు కూడాతెలియజేశారు. సింగరేణి పాఠశాల విద్యార్థులకు ప్రత్యక్షంగా విజ్ఞానం పెంపొందించుకొనుటకు పరిసర ప్రాంతాలలో అనేక సదుపాయాలు ఉన్నాయని ఉదాహరణకు థర్మల్ పవర్ ప్లాంట్, సోలార్ పవర్ ప్లాంట్, భూగర్భ గనులు, ఉపరితల బొగ్గు గనులు, బొగ్గు అన్వేషణ, బొగ్గు నాణ్యత నిర్ణయించే కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్స్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్స్, వర్క్‌షాప్స్, నర్సరీ, బొటానికల్ గార్డెన్స్, ఎకో ఫారెస్ట్ ఇలా అనేక సదుపాయాల నుండి ప్రత్యక్షంగా సందర్శించి విజ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉందని సెక్రటరీ తెలియజేశారు. సింగరేణి అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ప్రధాన ఆచార్యులు బోధన సిబ్బంది విద్యార్థులను విజ్ఞాన పర్యటనలకు తీసుకెళ్లి ప్రత్యక్ష ఉదాహరణల ద్వారా విద్యార్థులకు వివరించే చేయాలనికోరారు. భూపాలపల్లి పాఠశాల విద్యార్థులు తమకు ఈ యొక్క సోలార్ ప్లాంట్ సందర్శన ద్వారా సాంప్రదాయేతర విద్యుత్ వనరు గురించి, సౌర శక్తి విద్యుత్ ఉత్పత్తి గురించి ప్రత్యక్షంగా తెలుసుకోగలిగామని, అందుకు చొరవ తీసుకున్న సెక్రటరీ, కరస్పాండెంట్ ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర రెడ్డి, ఎస్ ఓ టు జి ఎం శ్రీ. కవీంద్ర గారికి హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేశారు.

## వీరభద్రయ్యకు కాంగ్రెస్ నాయకుడు లేళ్ల నివాళి



*జూలూరుపాడు, నవంబర్ 9 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామ సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు తండి వీరభద్రయ్య అనారోగ్యంతో మరణించగా శనివారం వీరభద్రయ్య దశదిన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ నాయకులు నున్నా రంగారావు, నర్వినేని పుల్లారావు, నున్నా కృష్ణయ్య, చౌడం నరసింహారావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి వంశీ, భుక్యా అమృ నాయక్, కుదురుపాక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిడిఎంఏ ఆదేశాలు బేఖాతరు చేసిన ఆర్డిఎంఏ

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీలో వారాంతపు సంత టెండర్లలో జరిగిన అవకతవలపై గురువారం కార్యాలయంలో జరిగిన విచారణ ప్రక్రియ సరైన పద్ధతిలో జరగలేదని సిడిఎంఏ ఆదేశాలను ఆర్డిఎంఏ బేఖాతరు చేశారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. విచారణ సంధర్భంగా మున్సిపల్ కార్యాలయంలో హాజరైన యెర్రా కామేష్ మాట్లాడుతూ టెండర్ల విచారణకు స్వయంగా ఆర్డిఏంఏ వెళ్లి విచారణ చేయాలని సిడిఎంఏ నుండి లిఖిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆర్డిఎంఏ తన కార్యాలయ సిబ్బందిని విచారణకు పంపించారని తెలిపారు. విచారణ మున్సిపల్ కార్యాలయంలో సరైన పద్ధతిలో జరగలేదని, దీనిపై మళ్లీ సిడిఎంఏకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. విచారణకు ఆర్డిఎంఏ గైర్హాజరుకు అతనిపై కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ నిధులు, కార్యాలయానికి వచ్చే ఆదాయం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, అవినీతిపరుల ఆటలకు అడ్డుకట్ట వేసేందుకు, ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా కాకుండా అక్రమ పద్ధతిలో జరిగిన సంత టెండర్ అంశంపై పోరాడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాధిక్ పాషా పాల్గొన్నారు.

## మేదరబస్తీ ప్రజల నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు




*కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు మేధరబస్తీ, లెనిన్ నగర్ పోచమ్మ గుడి దగ్గర గౌరవ కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు గారి ఆదేశాల మేరకు మరియు మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి గారి సూచనల మేరకు వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు సారధ్యంలో వార్డు ప్రజల ఆకాంక్ష మేధరబస్తీ, లెనిన్ నగర్ కాలనీ లో కొత్త బోరును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారు ఎప్పటికీ ప్రజల మధ్యలో ఉంటూ నిరంతరం ప్రజా సేవకై అహర్నిశలు కష్టపడుతూ కొత్తగూడెం ప్రజలకు ఎటువంటి ఆపద ఉన్న నేనున్నానంటూ ముందుకొచ్చి ప్రజల సమస్యలను విని వెంటనే తిరుస్తన్నారు. 19 వార్డు ప్రజలుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అని ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తారని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు, వార్డు పెద్దమనుషులు, వార్డుసభ్యులు , మహిళలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సాఫీగా సమగ్ర సర్వే

*చుంచుపల్లి, నవంబర్ 9 - ప్రభాతవార్త:*



మండలంలో సాఫీగా జరుగుతున్న సమగ్ర సర్వే పర్యవేక్షిస్తున్న అధికారులు చుంచుపల్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక , ఆర్థిక , ఆదాయ , విద్య , ఉపాధి ,రాజకీయ , కుల సర్వే మండలంలో సాఫీగా జరుగుతుంది . ఈనెల 6 నుండి ప్రారంభమైన సమగ్ర సర్వే మూడు రోజులు పాటు మొదటి దశలో భాగంగా ఇళ్లను గుర్తించి, ఇంటి యజమానుల పేర్లు స్టిక్కర్లు అంటించే కార్యక్రమం పూర్తి చేశారు . కీలకమైన రెండో దశ నేటి నుండి మొదలైంది. కుటుంబాల వారిగా సమగ్ర వివరాలు సేకరించినందుకు ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారు . దీనిలో భాగంగా విద్యానగర్ కాలనీలో జరుగుచున్న సమగ్ర సర్వేలో భాగంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇంటికి వెళ్లి సమగ్ర వివరాలను తాసిల్దార్ పి. కృష్ణ , ఎంపీఓ సత్యనారాయణ తో కలిసి ఏనుమునేటర్లు సర్వే వివరాలను సేకరించారు . ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో సమగ్ర సర్వే సాఫీగా నడుస్తుందని అధికారులతో కలిసి పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాసిరెడ్డి మురళి , విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఈవో , పంచాయతీ గుమస్తా తదితరులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పోడు భూమి విషయంలో ఘర్షణలు పడొద్దు,

*చంద్రుగొండ ప్రభాతవార్త*



ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చి ఆ భూములను సాగు చేసుకుని అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఒకవైపు చెప్తుంటే ఆ పోడు భూము విషయంలో కొందరు ఘర్షణలు పడటం సరి కాదని జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు . చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన పోడు భూముల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా పోడు కొట్టరాదని పోడు కొడితే కఠిన చర్యలు తప్పవని, ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పోడు పట్టాల భూముల్లో సరిహద్దు ల వివాదాల పేరుతో. గొడవలు పడరాదన్నారు. తోడు భూముల విషయంలో తరుచూ గొడవలు ఘర్షణ లకు దిగితే ఇచ్చిన పోడు పట్టాలు రద్దు చేసే అవకాశం ఉందన్నారు ఎలాంటి వివాదాలు ఉన్న వాటిని అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలి పోడు పట్టాదారులకు సూచించారు ఈ కార్యక్రమంలోనే చంద్రుగొండ ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య. చంద్రుగొండ ఎస్సై గంజి సప్న తదితరులు పాల్గొన్నారు

## ఊరు పేరు పై తకరారు....

## సర్వే అధికారుల తో గ్రామస్తుల అభ్యంతరం




*చంద్రుగొండ ప్రభాతవార్త*

మండలంలోని వెంకటాయ తండా పంచాయతీలోనే గ్రామం. ఓ గ్రామంలో గ్రామం పేరుపై తకరారు జరుగుతుంది వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని మారుమూల గ్రామం అయిన కర్షలబోడు తండ ఉంది. అయితే ఈ ఊరు పేరు గతంలో పులిగుండం లేదా పులిగుండాల అని పిలిచేవారు . ఇదే రెవెన్యూలో రికార్డులలో నమోదయింది అనంతరం కర్షల బోడు తండాగా నామకరణం అయింది ఇది ఇలా ఉండగా తాజాగా జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఎ న్యూ మారెటర్లకు ఇక్కడ అనూహ్యామైన చిక్కు వచ్చి పడింది తమ ఊరి పేరు పులిగుండం కాదని కర్షల బోడు అని రాయాలని గిరిజనులు కోరుతున్నారు దీంతో ఎన్యూమా రైటర్లు తహసిల్దార్ సంధ్యారాణి వద్దకు శనివారం చేరుకొని విషయం వివరించారు రికార్డుల్లో ఉన్న ప్రకారమే సర్వే నిర్వహించాలని ఎన్యుమ లెటర్లకు తాసిల్దార్ సూచించారు సమస్యను జిల్లా అధికారులకు నివేదిస్తామని ఆమె తెలిపారు

## ఘనంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం




*రుద్రంపూర్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*

సింగరేణి, ఏరియాలో కొలివై ఉన్నా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కార్తీక సందర్భంగా రెండవ శనివారం స్వామి వారి కల్యాణం ఘనంగా ,నిర్వహించటం, జరిగింది. ఈ కల్యాణానికి, భక్తులు, అధిక, సంక్యలో పాల్గొన్నారు., కల్యాణం అనంతరం, మ హా అన్నదానం, నిర్వహించారు, ఈ, కార్యక్రమములో శేషి కిరణ్ చార్యులు, పీవీకే 5 అలయ, కమిటీ, సభ్యులు, పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి



*ములకలపల్లి, నవంబర్ 09 ప్రభాతవార్త:*
అమరవీరుల ఆశయ సాధనే ల క్ష్యంగా పనిచేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కమిటి సభ్యులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్‌లు పిలుపునిచ్చారు. ఈనెల 1వ తేదీ నుండి 9వ తేదీ వరకూ జరుగుతున్న అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రం ములకలపల్లి పార్టీ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో వర్గాలులేని ఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేస్తూ అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్ళతో కూల్చివేయాలనే లక్ష్యంతో అనేకమంది ఈ దేశంలో పనిచేశారని అన్నారు. ఇలా ఈ ప్రాంతంలో అనేక మంది ప్రజాపంథా పార్టీలో కొనసాగుతూ విప్లవోద్యమంలో పనిచేస్తూ అమరులైనారని అన్నారు. వారి ఆశయాలను సాధించడమే మన లక్ష్యం అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సనాతన ధర్మం పేరుతో మతోన్మాద భావజాలంతో ప్రజల మధ్య చిచ్చుపెట్ట తమ రాజకీయ ప్రాబల్యం కోసం ప్రజా వ్యతిరేకమైన దుర్మార్గమైన చట్టాలను తీసుకువచ్చి దేశ సంపదను కొల్లగొడుతున్నారని అన్నారు. దోపిడి లేని ఒక నూతన వ్యవస్థను ఏర్పాటు చేయడమే అమరవీరులకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కావున అమరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడుతూ కార్మిక రాజ్య స్థాపనకోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ ప్రజాపంథా మండల నాయకులు యర్రగొర్ల రామారావు, పొడియం రాజు, భద్రు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9 లోపు కార్మికుల జీతాలు పెంచకుంటే పోరాటం ఉధృతం చేస్తాం

**- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.మధు**



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*
సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు డిసెంబర్ 9 లోపు పెంచకంటే , ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని ఎస్సి కేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు హెచ్చరించారు. సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద నేడు జరిగిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని చెప్పి సంవత్సర కాలం పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం కూడా కార్మికుల శ్రమను గౌరవించకుండా, వేతనాలు పెంచకుండా, ఈఎస్ఐ అమలు చేయకుండా, ఏడవ తేదీలోపు జీతాలు ఇవ్వకుండా, కార్మికుల కడుపులు కొడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అన్ని రకాలుగా సింగరేణి యాజమాన్యానికి అభివృద్ధికి పాటుపడుతున్న తమ నైపుణ్యంతోనే పనిచేస్తున్న కార్మికులకి హైస్కిల్డ్ వేతనాలు చెల్లించకుండా స్కిల్ వేతనాలతోని సరిపుచ్చుతూ శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు డి వీరన్, సురాం ఐలయ్య, భూక్యా రమేష్ , శ్యామ్ కుమార్, భాస్కర్ సక్రాం ప్రభాకర్ రమణ రమేష్. పాల్గొన్నారు .సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ రాజారావు సమ్మయ్య ఎస్ఎఫ్ఐ నాయకులు నగకృష్ణ , రామ్ చరణ్ తదితరులు పాల్గొని మద్దతు తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ (పా)కు వినతి పత్రాన్ని అందించారు.

## గిరిజనుల అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలి

**- టీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్**



*పాల్వంచ టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*
ఆదునికతకు దూరంగా కొండకోనల్లో నివసించే ఆదివాసీల అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర పాలకులు దృష్టి సారించాలిని, ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకుగానే పాలకులు పరిగణిస్తున్నారని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ శనివారం జరిగింది. ఆదివాసీలను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర పాలకులదేనన్నారు. అడవులనే నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులను ఆ అడవుల నుంచి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని, హరితహారం పేరుతో దాడులు, నిర్భందాలకు పాల్పడుతూ గిరిజనుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మల్లిస్తుండటంతో గిరిజన గ్రామాలు కనీస మోలిక వసతులకు నోచుకోవడం లేదన్నారు. కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో గిరిజనుల సంక్షేమంకోసం రూపొందించిన చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ ఆదివాసీలు అభివృద్ధి సాధించలేకపోతున్నారన్నారు. కొమరంభీం, బిర్షాముండ, సేవాల్, మల్లుదొర, సమ్మక్క, సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజ్యాంగం కల్పించిన చట్టాల అమలు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి స్ఫూర్తితో హక్కుల సాధన, పెట్టుబడి దారుల ఆదిపత్యం నుండి బైటపడేందుకు ఆదివాసీ గిరిజనులు సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి నాయక్, నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్, సోంది కుటుంబరావు, బానోతు వెంకట్, గూగుల్లోతు రామచంద్రనాయక్, వెంకట్ నర్సమ్మ, భూక్య దసురు, గూగుల్లోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏటిఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*పాల్వంచ టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*
పాల్వంచ కొమరం భీమ్ ఫంక్షన్ హాల్ నందు ఆదివాసి టీచర్స్



అసోసియేషన్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ జెండాను ఆవిష్కరించినారు. ఈ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నవంబర్ 9 2012న స్థాపించినప్పటి నుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ఉపాధ్యాయల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని, ఆదివాసి ఉపాధ్యాయు లందరికీ భరోసానిస్తూ సర్వీస్ పరమైన సమస్యలన్నిటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్ళుతుందని, ఏజెన్సీ ప్రాంతంలో 100 రిజర్వేషన్ల ద్వారా షెడ్యూల్ ట్రైబల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ల లో ఆవకాశం కల్పించిన ఏకైక సంఘం ఏటీఏ సంఘం అని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏజెన్సీ అలవెన్సెస్ సాధించి పెట్టిందని, భవిష్యత్ లో రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధ్యాయ నియమకాల్లో స్థానిక ఆదివాసులకు "ప్రత్యేక చట్టం " రూపొందించి ఆదివాసి బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ లో హెచ్.పీ 2, టీపి2 ట్టు మరియు పి ఈ టి పోస్టులను అప్ గ్రేట్ చేసి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వీరికి ప్రమోషన్ ఇవ్వాలని, కన్వర్ట్ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు బోధ నేతల సిబ్బంది పోస్టను మంజూరు చేయాలని,గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గత 40 సంవత్సరాల నుండి డైలీ వర్కర్ గా పనిచేస్తున్న కార్మిక సిబ్బందిని రెగ్యులర్ చేయుటకు అర్హత ఉన్న ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వివిధ రకాల బోధ నేతర సిబ్బంది పోస్టులను మంజూరు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖ యాజమాన్య పరిధిలో ఏకైక భద్రాచలం విద్యా కళాశాలల్లో అధ్యాపక , బోధనేతర సిబ్బంది పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ముడిగ సమ్మయ్య ,కల్లూరి బొర్రయ్య , జిల్లా బాధ్యులు తోలం వెంకటేశ్వర్లు కలం సత్యం , సిద్ధబోయిన వెంకటేశ్వర్లు , పడిగే మురళి ,సరియం రఘు ,సోయం కోటేశ్వరావు రాంప్రసాద్ రేసు వెంకటేశ్వర్లు గారు, కారం గాంధీ గట్టుపల్లి రాంప్రసాద్ తెల్లం రామకృష్ణ పెండేకట్ల ప్రసాద్ పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## వనమా నగర్,హమాలి కాలనీలలో పోలీసుల కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

*పాల్వంచ క్రైం, నవంబర్ 9 - ప్రభాతవార్త:*
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సూచనలతో శనివారం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వనమా నగర్,హమాలి కాలనీలలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా అక్కడ ఉన్న ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేసుకోవడం జరిగింది.మొత్తం 250 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 54 ద్విచక్ర వాహనాలు,02 ఆటోలను స్వాదీనం చేసుకోవడమైనది. అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో పోలీస్ జాగిలం చేత సోదాలు జరిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ సీఐ వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ ఏరియాలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు.తమ తమ ఏరియాల్లో ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ ఎస్సైలు సుమన్,జీవన్ కుమార్,పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్,ములకలపల్లి ఎస్సై రాజశేఖర్, స్పెషల్ పార్టీ సిబ్బంది,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణన సమగ్ర సర్వే అధికారులకు, సిబ్బందికి ప్రజలు సహకరించాలి



*పాల్వంచ టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే, కులగణన సర్వేలకు అధికారులకు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సర్వేను కొత్వాల ప్రారంభించారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ 1 వ వార్డు గడియకట్ట లోని కొత్వాల స్వగృహంలో సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, కులం, విద్య, ఉపాధి, రాజకీయ సర్వేకి కుటుంబ సమగ్ర సర్వేను అధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం, వార్డు, గ్రామం, నియోజకవర్గం, జిల్లా సమగ్ర సర్వే ద్వారా ప్రజలకు ఎలాంటి మోలిక సదుపాయాలు కల్పించాలో ప్రభుత్వానికి నివేదిక వస్తుందన్నారు. ఇంటింటి సర్వేకి అధికారులకు, ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని, తద్వారా ప్రభుత్వం ఆశయం నెరవేరుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమీషనర్ సుజాత, మేనేజర్ సత్యనారాయణ, ఐకేపీ ఏపీఎం వి రాంబాబు, వార్డు సూపర్ వైజర్ రవి ప్రసాద్, ఎన్యూమరేటర్ల యాటా అరుణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళినాయక్‌తోనే మానుకోటకు స్వర్ణయుగం

**-ప్రజల శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యం**

**-కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు**



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,నవంబర్9,ప్రభాతవార్త: మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌తోనే మానుకోటకు స్వర్ణయుగం పడుతుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు అన్నారు. మురళినాయక్ ఎమ్మెల్యేగా నామినేషన్ వేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు మొక్కను బహుకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శంతన్‌రామరాజు మాట్లాడుతూ గత పదేళ్ల విధ్వంసపు పాలనకు చరమగీతం పాడుతూ మానుకోట ప్రజలు మురళినాయక్‌ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎమ్మెల్యే ఆహర్నిశలు కృషిచేస్తూ ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. పనిలోనూ, పలకరింపులోనూ ఎమ్మెల్యే శ్రీమంతుడని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. మురళినాయక్ ఎదుగుదల, ప్రజాధారణను చూసి ఓర్వలేని కొంతమంది పార్టీ ముసుగులో విషం కక్కుతున్నారన్నారు. వర్గాలు, విభేదాలు అంటూ మీటింగులు పెట్టి పార్టీ శ్రేణులకు తప్పుడు సంకేతాలు పంపొద్దని హితవుపలికారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా వారందరికి ప్రజాసేవతోనే సమాదానం చెబుతున్న గొప్ప నాయకుడు మురళినాయక్ అని ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల అండ ఉన్నన్ని రోజులు మురళినాయక్‌ను ఎవరేం చేయలేరని నాలాంటి కాంగ్రెస్ పార్టీ సైనికులు నిరంతరం పహారా కాస్తుంటారని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను ప్రజాప్రతినిధుగా ఎన్నుకున్న మానుకోట ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్ముకున్న జనం కోసం అనుక్షనం పనిచేస్తూనే ఉంటానన్నారు. రాబోయే రోజుల్లో మానుకోటకు స్వర్ణయుగం తెస్తానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానుకోట పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్ నారాయణసింగ్, కొండి సాయికిరణ్‌నేత తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురం, మల్లంపల్లి, వెంకటాపురం గ్రామాల్లో శనివారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం అవుతాయన్నారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద సరుకులను తీసుకెళ్లి విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. నాణ్యమైన సరుకులకు మద్దతు ధర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెంచాల సతీష్, తలారి గణేష్, నాంపెల్లి సుధాకర్, జరుపుల శ్రీనివాస్, వెండి రోజనీల, మాజీ సర్పంచ్‌లు ఇట్టబోయిన స్వామి, రాజేశ్వర్‌రావు, రమేష్, నీలం పైడయ్య, సీఈవో ముద్రబోయిన రమేష్, రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల పరామర్శ

దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని రేబల్లె గ్రామానికి చెందిన కౌడగాని కార్తీక్‌కు రెండు సంవత్సరాల క్రితం తల్లి ప్రస్తుతం తండ్రి మృతి చెందడంతో బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పరామర్శించి మృతిపట్ల ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా తల్లి తండ్రి చనిపోయి నా అనే తోడు ఎవరు లేక ఒంటిరిగా మిగిలిన కార్తిక్‌కు నేను ఉన్నాను అంటూ భరోసాను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మాజీ సర్పంచ్ మెర్గు రాంబాబు, మాజీ ఎంపిటిసి మోహన్‌రావు, వెంకటాపురం పార్టీ అధ్యక్షులు కందిపల్లి శంకర్, రేపల్లె గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగరావు, మూర్తాల్ నిఖిల్‌ప్రసాద్, చంటి, రేబల్లె యూత్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్రసర్వేకు సహకరించి విజయవంతం చేయాలి

గార్ల, నవంబర్9 ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు సంబందిత ఎన్యూ మరేటర్,లు నిర్వహించనున్న కుటుంబ సమగ్రసర్వేకు ప్రతిఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని జిల్లాపంచాయితీ అధికారి హరిప్రసాద్, తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్రసర్వేకు సంబందించిన సామగ్రిని శనివారం ఎన్యూమరేటర్‌లకు అందించి సర్వేను ప్రారంభించి తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పలు సూచనలు, సలహాలు చేశారు. ఈనెల చివరి వరకు జరిగే కుటుంబ సమగ్ర సర్వేలో నిర్ణయించిన కుటుంబాలలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం సూచించిన నియమ, నిబంధనలు అనుసరించి సర్వేను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఎన్యూమనేటర్‌లు సర్వేకు వచ్చే సమయంలో అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం అందించిన అంశాలకు సరియైన సమాదానాలు ఎన్యూమనేటర్,లకు అందించి రికార్డులో పొందుపరిచేందుకు సహకరించాలని వారు కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రతి పోలింగ్ బూత్‌లలో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతీ యువకులు ఓటు నమోదు చేయుటకు క్యాంపస్ అంబాసిడర్లను ఏర్పాటు చేసి అధిక శాతం ఓటరు నమోదు చేసుకొనుటకు ఫారం 6 అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ ద్వారా నమో చేసుకోవడానికి ఓటర్స్. ఈసీఐ.గావ్.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి



ఖానాపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరు భాగస్వాములై అధికారులు సహకరించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను శనివారం ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఓపికతో ఉండి ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాదానాలు సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమాని వద్ద నుంచి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎంఆర్వో కిరణ్, ఎంపిడివో భారతి, ఎన్యూమనేటర్ దివ్య, రామ్మోణ్, పంచాయతీ కార్యదర్శి సుప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే తీరును పరిశీలించిన అధికారులు

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

ఇంటింటి సర్వే తీరును మండల స్థాయి అధికారులు శనివారం పరిశీలించారు. ఈ నెల ఆరు నుండి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సంబంధిత సిబ్బంది ఇంటింటికి వెళ్లి డోర్లపై స్టిక్కర్లు వేస్తున్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణిలు పలు ఇండ్లకు వేసి సర్వే విధానాన్ని తెలుసుకున్నారు. సర్వేలో పాల్గొన్న ఎన్యూమనేటర్లతో మాట్లాడి పలు సలహాలు, సూచనలు అందించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండాసర్వేనసమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్



ముదిగొండ ,ప్రభాతవార్త నవంబర్ 9

ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులుచేర్పులకు అవకాశం కల్పిస్తూ పోలింగ్ బూత్ ల పరిధిలో నేడు,రేపు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో స్పెషల్ క్యాంపెయిన్ లో భాగంగా ముదిగొండ మండల తహశీల్దార్ సునీత ఎలిజబెత్ శనివారం వెంకటాపురం,ముదిగొండ, కట్టకూరు, మేడేపల్లి, మాధాపురం, న్యూ లక్ష్మీపురం, సువర్నాపురం పలు పోలింగ్ బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముదిగొండ ప్రభుత్వ పాఠశాల, వెంకటాపురం పాఠశాలల్లో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. బీ.ఎల్.ఓ లు, ప్రజలకు అందుబాటులో ఉన్నారా ? లేదా అని ఆరా తీశారు.వారి వద్ద గల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు, మార్పులుచేర్పుల వివరాలను పరిశీలించారు. ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సూచించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. మృతిచెందిన ఓటర్లకు సంబంధించి వారి కుటుంబ సభ్యులను సంప్రదించి మరణ ధ్రువీకరణ పత్రం సేకరించి క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే జాబితా నుండి పేరు తొలగించాలని సూచించారు. తహశీల్దార్ వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్, సినియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఎడ్లబండ్ల ద్వారా ఇసుక తోలకాలకు అనుమతి ఇవ్వండి



(మధిర నవంబర్ 9 ప్రభాతవార్త)

మధిర పట్టణంలో గడిచిన కొన్నేళ్లుగా ఎడ్లబండ్లపై ఇసుకను తరలించి విక్రయించుకుని జీవన సాగిస్తున్న వారిని ఆటంకం కలిగించకుండా అనుమతి ఇవ్వాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ టిఆర్‌ఎస్ నియోజకవర్గ కన్వీనర్ తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు, మధిర సిఐ డి. మధు లకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధిర పట్టణంలో గృహ అవసరాలకు అవసరమైన ఇసుకను తోలుకొని జీవనం సాగిస్తున్న కుటుంబాల పట్ల సానుకూలతతో మానవ దృక్పథంతో ఆలోచన చేయాలన్నారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిఆర్‌ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, వైవి అప్పారావు, జెవి రెడ్డి. పరిస శ్రీనివాసరావులతో ఎడ్లబండ్ల యజమానులు ఉన్నారు.

# చివర గింజ వరకు కొంటాం..

**మద్దతు ధర ఇస్తాం...**

**రైతులు అధైర్య పడొద్దు డిసెంబర్ పూర్తి లోగా పెండింగ్ 13 వేల కోట్ల రుణమాఫీ**

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**



కూసుమంచి, నవంబర్ 9 (ప్రభాతవార్త) :

రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు అదనంగా రూ. 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల ఎలా వ్యవహరించాయో అందరికీ తెలుసన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ నెలలో వారికి ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ. 61,07,076 ల చెక్కులను పంపిణీ చేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త బండి క్రమం తప్పకుండా వస్తుందా..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తడి చెత్త, పొడి చెత్త ఇంటి వద్ద విడివిడిగా అందించాలి**

**ప్రణాళిక ప్రకారం పనిచేస్తే మెరుగైన పారిశుధ్య నిర్వహాలిణ**

**ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేలా పటిష్ట చర్యలు**

**ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోతే ప్రభుత్వ స్థలంగా బోర్డులు పెట్టాలి**

**పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 9 ప్రభాత వార్త

ఇంటికి చెత్త బండి సక్రమంగా వస్తుందా, చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, ఇంటి నుంచి తడి, పొడి చెత్త విడివిడిగా ఇస్తున్నారా అంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూబ్లీపుర, సారథినగర్ ప్రాంతంలో తిరిగి స్థానికులను అడిగారు. శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని జూబ్లీపుర, సారథినగర్ ప్రాంతాలలో చెత్త సేకరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారి పనులలో నిమగ్నమైన మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ ముచ్చటించారు. పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరవుతున్నారా, ఎంతమంది సిబ్బంది గైర్హాజరయ్యారు వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. మురికి కాల్వలు శుభ్రం చేస్తున్నారా, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందిస్తామని, పారిశుధ్య కార్మికుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికుల నుంచి, పై స్థాయి వరకు ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తేనే నగర పారిశుధ్య నిర్వహణ మెరుగవుతుందని అన్నారు. నగర కార్పొరేషన్ లో కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని, పారిశుద్ధ్య సిబ్బంది హాజరు పక్కగా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కూడలిలో కొన్ని ప్రదేశాలలో ప్రజలు చెత్త బయట వేస్తున్నారని, అలాంటి ప్రదేశంలో చెత్త వేయకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం, చెత్త వేయడం వల్ల దోమలు, కోతులతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ ఖాళీ ప్లాట్ లను యజమానులు శుభ్రం చేయకుంటే వెంటనే ప్రభుత్వ స్థలంగా బోర్డులు పెట్టాలని ఆదేశించారు. విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన చేపడుతున్నట్లు, మా దగ్గర అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, పిల్లలకు అవసరమైన వసతులు సమకూర్చామని తెలిపారు. ప్రభుత్వ బడులపై నమ్మకం పెంచుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు కల్పిస్తున్నామని, మందులు ఉచితంగా అందిస్తున్నామని, మందుల లభ్యత స్టాక్ వివరాలు బోర్డులో తెలిసే విధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్య, వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటుకు ధీటుగా మెరుగైన సేవలు ప్రభుత్వ రంగంలో లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

చర్ల : ప్రభాతవార్త :

చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టు పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఇద్దరు మావోలు లొంగిపోయారు. ఛత్తీసగఢ్ ప్రభుత్వం చేపట్టిన నక్సలిజం నిర్మూలన మరియు పునరావాస విధానం "నియాద్ నెలా నార్" పథకం ప్రభావంతో అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిభిరాలను ఏర్పాటు చేయడం మావోయిస్టులను కట్టడి చేస్తుంది. ఈ క్రమంలో మావోలు పోలీసులకు లొంగిపోతున్నారని పోలీసు ఉధికారులు తెలిపారు. ఇద్దరు లొంగిపోవడాని ఆర్ ఎఫ్ టీ కొంటా మరియు 50 219 కార్ప్సు సిఆర్పీఎఫ్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. లొంగిపోయిన వారిలో వంజం రమ (మిలీషియా సభ్యుడు) దిర్దో పొజ్జా తండ్రి దేవా (మిలీషియా సభ్యుడు) లొంగిపోయిన మావోయిస్టు వివరాలను సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ రెహాన్ అలీ ఖాన్, 219 కార్ప్సు సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్ కుమార్ 50 కార్ప్ సిఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ అవిలాష్ టాండన్ తెలిపారు.

# మెరుగైన పునరావాసం కల్పిస్తాం

**నిషేధిత మావోయిస్టులకు సహరిస్తే చర్యలు తప్పవు**

**ఆరుగురు మావోయిస్టు సానుభూతిపరుల అరెస్టు**

**వివరాలు వెల్లడించి నభద్రాచలం ఇంచార్జి డిఎస్పీ రవీందర్ రెడ్డి**

చర్ల : ప్రభాతవార్త :

మావోయిస్టు దళంలో పనిచేస్తున్న వారు అజ్ఞతం వీడి జనజీవన స్రవంతిలో




కలిస్తే ప్రభుత్వం తరుపున పోలీస్ శాఖ ద్వారా పునరవాసం కల్పిస్తామని భద్రాచలం ఇంచార్జి డిఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం చర్ల పోలీస్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు సిఆర్పీఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో ఏరియా డామినేషన్ లో భాగంగా తాలిపేరు సమీపంలోని టేకు ప్లాంటేషన్ అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా అనుమానంగా ఆ ప్రాంతంలో సంచరిస్తున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా ఒక వ్యక్తి దగ్గర ప్లాస్టిక్ సంచి ఉండడాన్ని గమనించి దాన్ని తీసుకొని పరిశీలించగా అందులో ఎలక్ట్రిక్ వైర్ ప్రెషర్ కుక్కర్ ఉంది విచారించగా వీరు మావోయిస్టు సానుభూతి పరులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో చర్ల మండలం చెన్నాపురం గ్రామానికి చెందిన మడకం దేవా సోడి ఉంగ సోడి కోస కలుమ అడుమ కడకం ఇడుమ కొవ్వాసి భీమయ్యలు వీరు కూబింగ్ వచ్చే పోలీసు బలగాలను టార్గెట్ చేస్తూ మటు బెట్టాలని సమాజంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించాలని నిషేదిత మావోయిస్టు పార్టీ అదేశానుశారం పనిచేస్తున్నట్లు విచారణలో తేలిందని గత నెల17న గోరుకొండ వద్ద పోలీసులను హతమర్చాలని ప్రెషర్ బాంబ్ కుక్కర్‌ను పేల్చారని డిఎస్పీ తెలిపారు. నిషేధిత మావోయిస్టులు చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడిన వారికి సహరించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసే వారికి మెరుగైన పునరవాసం కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సి.ఐ రాజువర్మ ఎస్.ఐ నర్సి రెడ్డి పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సర్వే పట్ల ప్రజల అపోహలు తొలగిస్తూ అవగాహన కల్పించాలి**

**సర్వేలో గుర్తించిన కుటుంబ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరచాలి**

**ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో జరుగుతున్న ఇంటింటి సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో ఎన్యూమరెటర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వేను సకాలంలో ప్రారంభించాలని, ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని, ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావని ప్రజలకు తెలియజేయాలని, సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ప్రజలు ఈ సర్వేలో పాల్గొనడానికి ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొనాలని ఏ ఒక్క ఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, సర్వే సమయంలో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పై అధికారులకు ఎన్యుమరేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఇఒ నాగలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధలు మావి... వసూళ్లు వాళ్ళవి

**చందా పేరుతో పదిలక్షల వసూళ్లు**

**డబ్బులు అడిగినందుకు గెంటివేత**

**పోలీసులను ఆశ్రయించినా దక్కని ఫలితం**

**విలేకరుల సమావేశంలో గోడు వెల్లబోసుకున్న బాధితులు**




**ఖమ్మం నవంబర్ 9, ప్రభాత వార్త :**

కరెంటు షాక్ తో 70 శాతం కాలిపోయిన శరీరంతో ఉన్న కొడుకును కాపాడుకునేందుకు కన్నీరు మున్నీరవుతూ తల్లిదండ్రులు హుటా హుటిన ఖమ్మం అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కొడుకు ప్రాణాలు కాపాడుకోవడం కోసం హైదరాబాద్ వెళ్లి రెండు మూడు నెలలుగా ఉన్నదంతా ఖర్చు పెట్టుకుంటూ కొడుకు ప్రాణాలు దక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నం ఒకటైతే.. చందాల పేరుతో వాళ్ళ కొడుకు ఫోటో పెట్టి కొందరు పది లక్షల వరకు వసూళ్ళు చేసుకున్న వైనం మరొకటి. ఆ విషయం తెలిసి అడిగినందుకు.. దిక్కున్న కాడ చెప్పుకో పో అని కిరాయికి ఉన్న ఇంటిలో నుండి గెంటి వేశారని పెంతల శోభ ఆవేదన వ్యక్తం చేసింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం, శ్రీ సాయి గణేష్ నగర్, రోడ్ నెంబర్ 14లో శోభ తన భర్త మధు ఇద్దరు పిల్లలతో కలసి పోట్ల శ్రీనివాసరావు ఇంట్లో ఏడు వేలు అద్దె చెల్లిస్తూ గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటూ చిన్నపాటి కిరాణం నడుకుంటున్నారు. ఈ క్రమంలో జూలై 4న డాబాపై ఆడుకుంటున్న తమ కుమారుడు భరత్ (9) కు ఇంటి పైన ఉన్న 33/11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో 70 శరీరం కాలిపోయింది. విగత జీవిగా పడిఉన్న తమ కుమారున్ని చూసి హుటాహుటిన ఖమ్మం ఆస్పత్రికి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకువెళ్లి సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రాణం దక్కింది కానీ సగం కాలిపోయిన ఎడమ కాలు తీసేసారని, కుడికాలుకు కూడా శస్త్ర చికిత్స చేస్తే నడవలేని స్థితిలో ఉన్న కొడుకును అంటిపెట్టుకొని ఉంటూ సొంత ఊరు సత్యనారాయణపురం నుండి డబ్బులు కూడపెట్టుకుంటూ వైద్యం కోసం మా బాధలు మేము పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. కరెంట్ షాక్ విషయమై శ్రీ సాయిగణేష్ నగర్ లో కిరాయి కుంటున్న ఇంటి యజమాని పోట్ల శ్రీనివాసరావు, నరేందర్ రెడ్డి, రమేష్, ప్రసాద్ లు మా బాబు ఫోటో పెట్టి కరెంట్ షాక్ తగిలిన బాబుకు దాతలు సహాయం చేయాలని గ్రూపుల్లో పోస్టు పెట్టి సుమారు పది లక్షల వరకు వసూళ్లు చేశారని ఆరోపించింది. దాతలు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఒక లక్ష, 22వేలు ఇచ్చి మిగతావి ఇవ్వకుండా పోలీస్ కేసు ఎందుకు పెట్టావని..? మిగతా డబ్బులు ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకో.. పో అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించింది. అంతేకాకుండా ప్రతి నెల కిరాయి కట్టుకుంటూ ఉన్న ఇంటిలో నుండి సమాచారం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా సామాన్లు అన్ని బయటపడేసి ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని ఇట్టి విషయమై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపనం చేస్తూ తిప్పుకుంటున్నారని వాపోయింది. జిల్లా అధికారులు స్పందించి, విచారణ చేసి బాబు ఫోటోతో దాతలు నుండి నలుగురు వసూళ్లు చేసిన పది లక్షల సొమ్మును ఇప్పించి కొడుకు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించి న్యాయం చేయాలని, బంగారం, నగదు, ఖరీదైన వస్తువులతో కూడిన సామాన్లు ఇంట్లో నుండి బయట పడేసిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని వేడుకొంది. ఈ విలేకరుల సమావేశంలో భర్త మధు, కొడుకు భరత్ లు ఉన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

**బూర్గంపహాడ్ ,నవంబర్ 9,ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే నుబూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన శనివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె ఎనీమరేటర్లకు సూపర్వైజర్లకు పలు సలహాలు సూచనలు చేశారు .ప్రశ్నావళి లో ఉన్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబ యజమాని వద్ద సమగ్ర సమాచారం సేకరించాలని ఆమె తెలియజేశారు. ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సూపర్వైజర్లు ఎప్పటి కప్పుడు నమోదు చేసిన పత్రాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలు అధికారులకు వారు అడిగిన సమాచారాన్ని ఇచ్చి అధికారులకు సహకరించాలని కోరారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో సమగ్ర కుటుంబ సర్వే మధ్యాహ్నం నుండి ప్రారంభించారు. ప్రతి పదిమంది ఎలిమినేటర్లకు ఒక సూపర్వైజర్ నియమించారు సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీఓ సునీల్ , వ్యవసాయ శాఖ అధికారి శంకర్, పంచాయతీ కార్యదర్శి భవాని , అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి లు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పిల్లలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

**వైద్యాధికారి శ్రీధర్**

చర్ల : ప్రభాతవార్త



వసతి గృహాల్లో ఉండి విద్యను అభ్యసించే విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారి డా, శ్రీధర్ సూచించారు. శనివారం కేజీబీవీ స్కూల్లో మరియు ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో విద్యార్థులకు వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు . చిరు వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యం అందించడం జరిగింది. జ్వరంతో బాధపడుతున్న ఇద్దరికీ రక్త పరీక్షలు చేసి మందుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు ఆశా కార్యకర్త కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్09 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా మణుగూరు మండలానికి చెందిన 23మంది లబ్ధిదారులకు రూ.9లక్షల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పాయం

**- మణుగూరు వాకర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, క్రీడాకారులు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్09 :



ఇచ్చినమాట పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిలబెట్టుకున్నారని మణుగూరు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు, క్రీడాకారులు అన్నారు. శనివారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు ఇటీవల అభివృద్ధి చేసిన మైదానంలో వారు విలేకరులతో మాట్లాడారు. మణుగూరు జడ్పీ స్కూలును పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్కూలు మైదానం అభివృద్ధికి, మంచినీటి సౌకర్యానికి రూ.20లక్షలు మంజూరు ఇచ్చారని, పనులను వెంటనే శరవేగంగా పూర్తిచేయించారని అన్నారు. ప్రత్యేకంగా ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పీసీసీ సభ్యులు చందా సంతోష్, సీనియర్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, గాండ్ల సురేష్, బొజ్జా త్రిమూర్తులు, ఏఎం చారి, రహీంపాష తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు సామాజిక కార్యకర్త వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్09 :



మణుగూరు మండలంలో వీధి కుక్కల ప్రజలను హడలెత్తిస్తున్నాయని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహశీల్దార్ రాఘవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల మండలంలోని సమితిసింగారం, సీతానగరం గ్రామాల్లో కుక్కలు ఓ చిన్నారితో పాటు మరో నలుగురిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయని, రాత్రి వేళల్లో కుక్కల అరుపులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ద్విచక్ర వాహనాలను వెంబడిస్తున్నాయని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ సంకల్పం

**- సమగ్రసర్వేతో సామాజిక ప్రయోజనాలు**

**- మణుగూరు మండలంలో సమగ్రకుటుంబసర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్09 :



ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రధాన సంకల్పమని, అందులో భాగంగానే రాష్ట్రప్రభుత్వం సమగ్ర కుటుంబసర్వేను ప్రవేశపెట్టిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని విప్పలసింగారం గ్రామంలో రాష్ట్రప్రభుత్వ సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమగ్రసర్వేతో ప్రజలకు సామాజిక ప్రయోజనాలు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి కుటుంబంలోని వివరాలను అధికారులు సేకరిస్తారని, ప్రతిఒక్క ఇంటి యజమాని సర్వే జరిగే సమయంలో కుటుంబసభ్యుల పూర్తివివరాలను తెలియజేయాలన్నారు. సర్వే చేస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయంకు గ్రామస్తులు, అధికారులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్‌పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్తుల భద్రతకు నిఘాపెట్టాలి

**- అప్రమత్తంగా విధులు నిర్వహించాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్09 :



సింగరేణి సంస్థ ఆస్తుల భద్రతకు ప్రత్యేకంగా నిఘాపెట్టాలని, సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సింగరేణి జీఎం(సెక్యూరిటీ) చందా లక్ష్మినారాయణ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియాలోని మెయిన్ చెక్‌పోస్ట్, పీకేఓసీ, మణుగూరు ఓసీ చెక్‌పోస్టులతో పాటు, ఓసీ క్వారీల వ్యూపాయింట్లను సందర్శించి పరిశీలించారు. ఆయా చెక్‌పోస్టుల్లో రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ ఆస్తులను కాపాడాలని, సెక్యూరిటీ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు జీఎం(సెక్యూరిటీ) చందా లక్ష్మినారాయణను ఘనంగా సన్మానించారు. ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, పీకేఓసీ, మణుగూరు ఓసీల పీవోలు లక్ష్మిపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(క్వాలిటీ) వెంగలరావు, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, సర్వే ఆఫీసర్ శైలేంద్ర, పర్యావరణ అధికారి జె.శ్రీనివాస్, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, డీవైపీఎం అవినాష్, సంధ్యారాణి, ఓంకార్‌బాబు, బాబుల్‌రాజ్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

పినపాక ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను సంబందిత అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే దేశం లోని మిగిలిన రాష్ట్రలకు ఆదర్శం అన్నారు.సర్వేను అత్యంత ఖచ్చితత్వంతో,ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వతంత్ర రెడ్డి, యాకూబ్ పాషా, కొంపెల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ ఐ రాజ్ కుమార్**



పినపాక ప్రభాతవార్త :

సైబర్ నేరగాళ్ల బారినపడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ళ బయ్యారం మండలం ఎస్ఐ రాజ్ కుమార్ సూచించారు. ఎస్ఐ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాట్లు హెడ్ కానిస్టేబుల్ మల్సూర్ తెలిపారు.గోపాలరావుపేట గ్రామంలో పోలీస్ శాఖ శనివారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో అయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు చరవాణిలో గాని,ప్రత్యక్షంగా గాని మీ బ్యాంక్ వివరాలు, ఆధార్ వివరాలు, ఓటీపీలు చెప్పమని అడిగి మీ బ్యాంక్ ఖాతాలోని డబ్బులు డ్రా చేసుకునే అవకాశం ఉందన్నారు.సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే అధికారులు ఎటువంటి బ్యాంక్ వివరాలు,ఓటీపీలు చెప్పమని అడగరని తెలియజేశారు. అనుమానస్పదంగా ఎవరైనా వచ్చి వివరాలు అడిగినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పినపాక, ప్రభాతవార్త

నియోజవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం మండలంలో పర్యటించారు.పర్యటంలో భాగంగా మండల పరిధిలోని పలువురి బాధిత కుటుంబ సభ్యులు మూడు లక్షల 25 వేల రూపాయల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్ల శ్రీనివాస్ రెడ్డి భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయలపాలై తిరిగి కోలుకొని ఇంటివద్ద ఉన్న సందీప్ రెడ్డిని కలిసి పరామర్శించి,ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుం దాం.





*గుండాల, ప్రభాతవార్త:*

భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అనేకమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని వారి ఆశయాల సాధనలో నేడు హరించబడుతున్న ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం కోసం ప్రజలంతా ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జీవి చలపతిరావు, సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధు, వి. సంధ్య, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్)జాతీయ కన్వీనర్ ముక్తిస్నత్య లు పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల స్మారక సభల సందర్భంగా గుండాల మండలం కాచినపల్లిలో నిర్వహించిన బహిరంగ సభ ఆళ్లపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పున్నె రంగయ్య అధ్యక్షత వహించిన అమరవీరుల జెండాను న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ కోరం సీతారాములు ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం పదివేల మంది నాయకులు తమ అమూల్యమైన ప్రాణాలు నడిపించారని వారు అన్నారు. నాడు వెనుకబడిన వారికోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు చదివిన చదువులను వదిలి ఉద్యోగాలను వదిలి కుటుంబాలను వదిలి పేద ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ఈ విప్లవోద్యమంలో పనిచేశారని వారు అన్నారు. గోదావరిలోయ పరిపాక ప్రాంతంలో 11 లక్షల ఎకరాల పోడుభూమిని పంచిపెట్టిన చరిత్ర న్యూడెమోక్రసీకి ఉందని వారు గుర్తు చేశారు. న్యూడెమోక్రసీ పార్టీ ఎన్నో హక్కులను సాధించి పెట్టిందని ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని నూతన ఆర్థిక సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములను ఆదివాసీల నివాసం ఉంటున్న ప్రాంతాలను ఖాళీ చేర్పించడం కోసం కొత్త చట్టాలను తీసుకొచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ ఆపరేషన్ ఆల్ అవుట్ పేరుతో ఆదివాసులపై దాడులు చేస్తుందని వారు అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కులను చెప్పి ప్రశ్నించే గొంతుకులపై కత్తి పెడుతుందని వారన్నారు నేడు అమరవీరుల స్థూపాల కోసం తరలిస్తున్న ఇసుకను కూడా పోనివ్వకుండా అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతామని ప్రకటనలకే పరిమితమైందని వారన్నారు. ఈ ప్రాంతంలో విప్లవోద్యమానికి ప్రజలకు ఎనలేని బంధం ఉందని ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని దాడులను ఎదుర్కొని త్యాగాలు చేసిన చరిత్ర ఈ ఇల్లెందు ప్రాంతానికి ఉందని వారు గుర్తు చేశారు. కామ్రేడ్ మధు సంధ్యాలపై టాడ పిడి ఊప దేశద్రోహం లాంటి కేసులు పెట్టిన భయపడకుండా ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నారని వారు అన్నారు ఈ విప్లవోద్యమంలో ఎల్లవేళలా ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తారని వారు అన్నారు అమరవీరుల ఆశయాల సాధనలో భాగంగా మనమంతా ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని హిందుత్వ భావాజాలాన్ని వ్యతిరేకించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు వస్తున్న నూతన చట్టాలను తిప్పి కొట్టాలని అప్పుడే అమరవీరులకు నిజమైన నివాళులని వారు పిలుపునిచ్చారు. ఈ సభ లో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే సీతారామయ్య, న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎనగంటి చిరంజీవి లు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. అరుణోదయ కళారూపాలతో కాచనపల్లి అమరవీరుల చరిత్ర నాటిక ప్రదర్శించారు అరుణోదయ కళారూపాలు ప్రజల్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా డివిజన్ నాయకులు యాసారపు వెంకన్న ,పర్శిక రవి, అరేం నరేశ్, ఇసం కృష్ణన్న, గడ్డం లాలయ్య, మెస్ గోపాల్, కే సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, ఆటికం శేఖర్, డి ప్రసాద్, ఎటి నరసింహారావు, కల్తీ వెంకటేశ్వర్లు, పొడుగు నరసింహారావు, చింత ఉదయ్, ముసలి సతీష్ ,చింతా రజిత, వై ప్రకాష్, హర్ష్య, ఉపేందర్, వై జానకి, బయ్య శారద, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

*ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శుక్రవారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. సర్వేకు సంబంధించిన ఫారం ను సక్రమంగా నింపుతున్నారా లేదా అనేది పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే చేసిన ప్రతి ఒక్క ఇంటి గోడపై కచ్చితంగా స్టిక్కర్ అంటించాలని కోరారు. ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ



యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా వివరించాలన్నారు. సర్వే చేసిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. సమగ్ర సర్వే అని ఫోన్ ద్వారా ఎవరికి ఎటువంటి సమాచారం ఇవ్వవద్దని, ప్రభుత్వం నుంచి జరిగే సర్వే ఎట్టి పరిస్థితులను ఫోన్ ద్వారా నిర్వహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే బృందం అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు

### -ఒక్కో ఇంటి డాటాకు గంట సమయం

*బయ్యారం,నవంబర్9,ప్రభాతవార్త:*

తెలం గాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులాల గణన తెలుసుకొని వారికి ఆర్థిక, సామాజిక వివరాలు తెలుసు కోవాలని భావించినా క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. బయ్యారం మండలంలో 15,141కుటుంబాలకు ఈ నెల 6నుండి 8వరకు కుటుంబ సర్వే చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించారు. మండలకేంద్రంలో శనివారం సర్వేకు 106 మంది సిబ్బంది, 10మంది సూపర్‌వైజర్లు సర్వే నిర్వహించారు. 76విషయాలపై గణన చేయాల్సి ఉండగా కొంతమంది వారి వివరాలు చెప్పడంలో తడబడుతున్నారు. వారి ఆదాయ వివరాలు చెప్పడానికి కూడా ససేమిరా అంటున్నారు. ఆర్థిక విషయాల్లో తప్పులు చెబుతున్నట్లు సమాచారం.



ఎన్యూమరేటర్లు ఒకటి, రెండు ఇండ్లు సర్వే చేసేసరికి అలసిపోతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా సర్వే పూర్తి అయ్యే సరికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని సర్వే సిబ్బంది చర్చించుకుంటున్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా ఉండాలి



*టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 09:*

టేకులపల్లి మండలంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా ఉండాలని, తప్పులు లేకుండా చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేశ్ వీ పాటిల్ మండలంలో సర్వే చేస్తున్న అధికారులకు సూచించారు. టేకులపల్లి మండలంలో ప్రారంభమైన కుటుంబ సర్వేను ఆయన శనివారం సులానగర్ గ్రామంలో పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు...నమోదు చేసుకున్న వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంట్లో సమగ్రం సమాచారం తీసుకోవాలని, వారి సమాచారం భద్రంగా ఉంటుందని సర్వేలో కుటుంబ సభ్యులను వివరించాలన్నారు. సర్వేలో ఎలాంటి తప్పుల కొట్టివేతలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మండల అధికారులు ఎంపీడీవో రవీంద్రరావు, తహసీల్దార్ నాగభవాని, ఎపీవో శ్రీనివాస్, ఎంపీవో గాంధీ, సులానగర్ కార్యదర్శి పవిత్ర పాల్గొన్నారు.

## పండ్ల మొక్కలను నాటిన అయ్యప్ప స్వాములు

*టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 09:*

టేకులపల్లి మండలంలోని రామాలయ ప్రాంగణంలో పండ్ల మొక్కలను అయప్ప స్వాములు శనివారం నాటారు. టేకులపల్లి మండల కేంద్రంలోని రామాలయం, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామీ ఆలయం ప్రాంగణంలో మొక్కలను బానోత్ సర్దార్ అందజేశారు. ఈ సందర్భంగా



శనివారం బత్తాయి, నిమ్మకాయ మొక్కలను అయప్ప స్వాములు రాయాలయ ప్రాంగణంలో నాటారు. ఈ కార్యక్రమంలో అయప్ప స్వాములు బోడ మంగీలాల్‌నాయక్, జాటోత్ రమేష్, లక్ష్మణ్ స్వాములు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కలెక్టర్

*ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్ శనివారం సందర్శించారు. రూ. 65 లక్షల టిజియంఐడిసి నిధులతో



చేపట్టనున్న ఇళ్లను ప్రభుత్వ వైద్యశాల మరమ్మత్తు పనులను పూర్తి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రూ. 65 లక్షల టిజియంఐడిసి నిధులతో చేపట్టిన ఎలక్ట్రికల్, డ్రైనేజ్, ర్యాక్స్, రూఫ్ లీకేజ్ పనులు జాప్యం చేయకుండా చూడాలని కాంట్రాక్టర్ ను కోరారు. నిధులు మంజూరు చేసి 3 నెలలు కావస్తున్న పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయన్నారు. అనంతరం వైద్యశాలలో కలియ తిరుగుతూ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా. హర్షవర్ధన్, వైద్యులు డా. బన్సీ, డా. రాంనివాస్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్ళగూడెంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త :*
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను శనివారం ప్రారంభించారు. ఈ సర్వేలో కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, తాళ్ళగూడెం పంచాయితీ మాజీ పాలకవర్గ సభ్యుడు నల్లమోతు వెంకటనర్సయ్య, నల్లమోతు మురళి, సింగం బాలయ్య, బలవంతుల నరేష్, శ్యామల నాగమణి, ఆరోగ్యం, కొమ్ము రామారావు, తాళ్ళగూడెం, టేకులతండా పంచాయితీ కార్యదర్శులు విజయ్‌కుమార్, నాగేంద్రబాబు, ఉపాధ్యాయురాలు విజయ, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగిద్దాం...




*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*
భూమి, భుక్తీ, విముక్తి, సమసమాజ స్థాపనకై భారత విప్లవోద్యమంలో పనిచేస్తూ తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుల పోరాటాన్ని కొనసాగించాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ.ఝాన్సీ, డివిజన్ కార్యవర్గ సభ్యులు ఎన్వీ రాకేష్‌లు శనివారం కోరారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కామేపల్లి మండలం హరిచంద్రాపురం గ్రామంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ.... ఈ సమాజంలో దోపిడీ దౌర్జన్యాలు ఉన్నంతకాలం విప్లవకారులు పుడుతూనే ఉంటారని సమాజం కోసం పోరాటాలు చేపడతారన్నారు. కులం, మతం విధ్వేషాలకు దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా సుమరశీల పోరాటాలను నిర్వహిస్తూ సమాజ మార్పులో ప్రజలు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు మంగీలాల్, కిషన్, సౌమ్య, వాగ్య, ధస్మా, సోనీ, గాంధీ, లాల్‌సింగ్, సాల్కు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల నమోదును సద్వినియోగం చేసుకోవాలి...



*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త :*
ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని 18ఏళ్ళు నిండిన వారు సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్ కోరారు.
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పోలింగ్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ.... ఓటు హక్కు కోసం అందుబాటులో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను 18ఏళ్ళు నిండిన వారు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్సిపెక్టర్ సక్రు నాయక్, పంచాయతీ కార్యదర్శి శంకర్, బిఎల్‌వోలు సొందుభి, దుర్గ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త:*
స్థానిక గెస్ట్‌హౌస్ ఏరియాలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణీలకు సామూహిక సీమంతాల వేడుకను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం టీచర్ ఉషా ఆధ్వర్యంలో కేంద్రం పరిధిలోని గర్భవతులకు సాంప్రదాయబద్ధంగా సీమంతాలను చేశారు. వారికి గాజులు, పసుపు తదితర వస్తువులను అందజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం పరిధిలోని చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వనదుర్గాంబిక దేవాలయంలోకార్తీక వన సమారాధన



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అతి పురాతన శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలో నేడు అనగా ఆదివారం కార్తీక వన సమారాధన నిర్వహించనున్నారు. వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి ఆలయ 10వ వార్షికోత్సవం పురష్కరించుకొని ఉదయం 10గంటల నుండి ఈ కార్తీక వన సమారాధన జరుగుతుందని భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి అదిక సంఖ్యలో రావాలని కోరారు. అయ్యప్ప, భవాని, దీక్ష దారులకు ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేయబడిందని ఆలయ కమిటీ పేర్కొంది.

## డిప్యూటీ సీఎంను కలిసిన జేబీ శౌరి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, జేబీ శౌరిలు కలిసి కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న అనేక రకాల సమస్యలపై మెమొరండం సమర్పించడం జరిగింది. ప్రధానంగా ప్రభుత్వపరంగా జరుగుతున్న అభివృద్ధి పనులు అన్ని ప్రభుత్వ, వైద్య, విద్య, రంగాలతో పాటుగా సింగరేణిలో అభివృద్ధి పరంగా జరుగుతున్నటువంటి మార్పులకు కొంతమంది అధికారుల అలసత్యం గురించి మరి ముఖ్యంగా కొన్ని రాజకీయ పార్టీలు పొత్తుల పేరుతో చేస్తున్న తప్పుడు పద్ధతుల వలన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలును అనేక రకాలుగా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్మాణం గురించి రానున్న స్థానిక సంస్థలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయడం కోసం అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ కోసం తీసుకొస్తున్న విధి విధానాల గురించి వారు క్షుణ్ణంగా వివరించారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## అమరువీరుల ఆశయాలు కొనసాగిద్దాం



*దమ్మపేట, ఏజెన్సీ, నవంబర్, 9, ప్రభాతవార్త ;*
అమరువీరుల అశయాలు కొనసాగిద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్లగుంపు గ్రామంలో కాకా వెంకటేష్ అధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా అమరవీరులకు ఘనంగా నివాళులఅర్పించారు. నూపా భాస్కర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, దేశ ప్రజల విముక్తికోసం ప్రజ ఉద్యమాలు నిర్మిస్తు ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన కమ్యూనిస్టుల త్యాగాలు మరువద్దని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి మరులైన పొట్ల రామ నర్సయ్య, చంద్రా పుల్లారెడ్డి, దేవుల పల్లి వెంకటేశ్వరావు, తరిమిల నాగిరెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, నీలం రామచంద్రయ్య, వంటి ఎందరో నాయకుల అశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చేగౌరవమన్నారు. దేశంలో నరేంద్ర మోడి కర్మిక, రైతాంగా విదానలకు వ్యతిరేకంగా, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిలు అమలు చేసేంత వరకు కలిసి పోరాడదామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తెల్ల నగేష్, బోగ్గం రాజులు, కుంజా పాపారావు, రాజ్ కుమార్, సోయం నగేష్, రాము, బుజ్జి, వరలక్ష్మి, రాధ, ముత్తమ్మ తదితరులు పాల్గోన్నారు.

## సర్కార్ దవాఖానలో పండ్లు పంపిణీ





*కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:*
స్వాతంత్ర్య సేమరయోధుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పిండిపోలు రామయ్య 90వ జయంతి సందర్భంగా శనివారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో, రామవరం మాతాశిశు కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రాధామోహన్, స్థానిక పెద్దలు కాసుల వెంకట్, ఎంఎ రజాక్, మాదా శ్రీరాములు, పోతు పురుషోత్తం, సుధాకర్, పిండిపోలు రామయ్య సేవా సంస్థ అధ్యక్షుడు బుజ్జికన్నయ్య, రాజేశ్వరి, అభిజ్ఞ శ్రీ, దేవీసింగ్, చరణ్, వసీం పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పర్యవేక్షించిన తహాశీల్దార్,ఎంపీడీవో

*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*
మండలంలో శనివారం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్‌లు పర్యవేక్షించారు. కొమ్మినేపల్లిలో నిర్వహించిన సర్వేను తహాశీల్దార్ సుధాకర్ పర్యవేక్షించగా జాస్తిపల్లిలో నిర్వహించిన సర్వేను ఎంపీడీవో జి.రవీందర్ పర్యవేక్షించారు. సర్వేను పటిష్టంగా నిర్వహించాలని, ఎటువంటి లోటుపాట్లు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఎన్యు మరేటర్లకు సూచించారు. అనంతరం సర్వే సిబ్బందికి ప్రజలు సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ టీ.నరేందర్, సెర్ప్ సీసీ కటికోల వీరభద్రం, ఆర్ఐ సక్రు నాయక్, ఎంపీవో పి.ప్రభా కర్‌రెడ్డి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, ఎన్యుమరేటర్లు, కార్యదర్శి శంకర్, పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం సిబ్బందికి ప్రజలు సహకరించండి

*కారేపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో ఇంటింటి కుటుంబ సర్వే శనివారం ప్రారంభించారునేటి . ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, భూమి, రుణాలు, వ్యవసాయం, స్థిరాస్తి, రేషన్ సహా పలు అంశాలపై ఎన్యుమరేటర్లు వివరాలు సేకరిస్తారు. 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక పరిశీలకుడిని నియమించగా, 10 శాతం కుటుంబాలను వీరు మరోసారి సర్వే చేస్తారు. ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది దీని కనుగుణంగాప్రభుత్వ ఆదేశాల ప్రకారం సింగరేణి మండలంలోని 158 ఎన్యూమరేటర్ బ్లాక్ లలో 157 మంది ఎన్యూమరేటరులతో అన్ని గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వే శనివారం మధ్యాహ్న సమయం తర్వాత ప్రారంభించారు ఈ సందర్బంగా కారేపల్లి చిన్నమడం పల్లి చర్లపల్లి మాణిక్యారం మెదలగు గ్రామాలలో జరుగుతున్న సర్వే ను మండల ప్రత్యేక అధికారి నవీన్ బాబు, సర్వే సూపర్వైజర్ సుధీర్ తో కలసి పరిశీలించి వారికి సూచనలు చేశారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు



సేకరించి నమోదు చేస్తారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్1, పార్ట్2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. కాగా, ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కుటుంబ యజమాని ఎవరు?, ఆ ఇంట్లో ఉండే మొత్తం కుటుంబాలు ఎన్ని? అనే సమాచారం ప్రస్తుతం ఉన్న ఇంట్లో వారి స్వగ్రామంలో సర్వే చేయించుకోవచ్చు అన్నారు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్తులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్కు తెలపాల్సి ఉంటుందన్నారుఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యుల పేర్లు, మతం, కులం, వయసు, మాతృభాష, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, ఆదాయం, ఇల్లు, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, విద్య, ఉద్యోగం, వృత్తి, వలసలు, ఐదేళ్ల నుంచి తీసుకున్న బ్యాంకు లోన్ల గురించి పూర్తి సమాచారం చెప్పాల్సి ఉంటుందన్నారు అప్పులు ఎందుకు తీసుకున్నారు. ఎక్కడ నుంచి లోన్లు పొందారు. ఏదైనా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో పాల్గొంటే ఆ వివరాలు సైతం ఎన్యుమరేటర్ సేకరించనున్నారు.ఆధార్, ధరణి పాస్ పుస్తకం పాన్, రేషన్ కార్డు, సెల్ఫోన్ నంబర్లు కూడా నమోదు చేస్తారన్నారు. కాబట్టి ఆయా పత్రాలు దగ్గర పెట్టు కోవాలని సూచించారు ఒక్కో కుటుంబ వివరాల సేకరణకు 1020 నిమిషాలు పట్టే అవకాశం ఉంటుందని. పత్రాలు దగ్గర పెట్టుకుంటే ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు వివరాలు చెప్పడం తేలిక అవుతుందన్నారు. మొత్తం వివరాలు పూర్తయ్యాక తాను చెప్పిన వివరాలన్నీ నిజమేనని ప్రకటిస్తున్నట్లుగా కుటుంబ యజమాని సంతకం తీసుకుంటారని అన్నారు .మండల ప్రజలు సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## అధ్వానంగా మారిన రహదారి మార్గం!

### అధికారులు ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా?



*కారేపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త*

ప్రతినిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి ఈ సంవత్సరం భారీ వర్షాల ప్రభావం చే మండలంలో ప్రధాన రహదారి మార్గాలు గుంతల మయమై తరచుగా ఇటీవల కాలంలో ప్రమాదాలు జరుగుతున్నాయి సహజంగా ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించే అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకుంటే కొంతమేర వారి ప్రమాదాలు నియంత్రించవచ్చు అయితే ఎంతో రద్దీగా ఉండే రహదారి మార్గం అధ్వాన్నంగా మారి పాదచారులు వాహనాలు సైతం ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని తీరుకు నిదర్శనం రహదారి మార్గం దుస్థితి చూసి మాదారం మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు సొంత ఖర్చులతో రహదారి ప్రక్కన చెత్తాచెదారాన్ని తొలగించారు. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని రొట్టెమ్మకిరేవు మాదారం బీటీ రహదారి మార్గం నాలుగు



కిలోమీటర్లు నేడు కంకర బీటీ లేచిపోయి ప్రమాదకరంగా మారింది ప్రధానంగా మూలమలుపు మార్గంలో పూర్తిగా కంకర లేచిపోయి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల విధుల నిర్వహణకు వెళ్తున్న కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన విధితమే అదేవిధంగా ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలు ఉన్న ఎనిమిది సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ఈ మార్గంలో ఇప్పటివరకు మరమ్మతులకు నోచుకోలేదు దీనికి తోడు గతంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయానికి పెద్ద వాహనాల ద్వారా ఎర్ర మరం భారీగా తోలకాలు కొనసాగించారు దీంతో రహదారి మార్గం కంకర లేచిపోయి అధ్వానంగా మారింది ఈ విషయమై అప్పటి జిల్లా అధికారులకు గ్రామస్తులు వినతి పత్రం కూడా అందజేశారు అయితే ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోవటం విస్మయం కలిగిస్తుంది ప్రతిరోజు డోలమైట్ మైన్స్ వాహనాలు రైతులు స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రహదారి మార్గాన్ని తాత్కాలిక మరమ్మతులు చేపట్టాల్సిందిగా బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయశాఖ స్పెషల్ ఆఫీసర్ సురేంద్రమోహన్



*వైరా, నవంబర్09,ప్రభాతవార్త:*

వైరా వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం సురేంద్రమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సురేంద్రమోహన్ రైతుల సమసనయలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందనిఅన్నారు. పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు. సన్నరకం ధాన్యానికి రూ.500లు బోనస్ కల్పిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడిఎస్వో చందన్కుమార్, సివిల్సప్లై అధికారులు పాల్గొన్నారు.

## పత్తి తీత నిల్వలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

పత్తి పంట ప్రధానమైన పంటల్లో ఒకటి.ప్రస్తుతం తీత దశలో ఉన్న ఈ పంటకు నాణ్యతను పెంచడం, మార్కెట్లో మంచి ధర పొందడం కోసం తీత నిల్వ సమయంలో రైతులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి కోరారు.ఈ మేరకు శనివారం మండల పరిధిలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పత్తి చేలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు.

– తీత జాగ్రత్తలు ః దఫదఫాలుగా తీయడం... పూత దశలోకిరావడం వల్ల దాదాపు 4సార్లు తీయవలసి ఉంటుంది.కాగా ఎండిన పత్తిని మాత్రమే గుల్లల నుంచి వేరు చేయాలి...లేకపోతే తొడిమలు, కాడలు, ఆకులు పత్తిలో కలిసే ప్రమాదం ఉంది. – సమయానుకూల తీత ః... చలికాలంలో ఉదయాన్నే మంచు వలన పత్తి తేమగా ఉంటుంది.కాబట్టి ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు లేదా సాయంత్రం 3గంటల నుండి 6గంటల మధ్య తీయడం మంచిది. – ఎండలో తీయడం ః.... మధ్యాహ్నపు ఎండలో తీయడం వలన్ల తొడిమలు, కాడలు ఎక్కువగా చేరతాయి.కాబట్టి తగిన సమయాన్ని పాటించడం ఉత్తమం. – ఆరబెట్టడం, నిల్వ ః... నీడలో ఆరబెట్టడం... పత్తిని నీడలో ప్లాస్టిక్ పట్టాల మీద లేదా తాటి ప్రతుల మీద వేరు చేసి 1,2రోజులు ఆరబెట్టడం వల్ల గింజ గట్టిపడుతుంది.తేమ వాతం తగ్గి పత్తి శుభ్రంగా ఉంటుంది.

– తేమ తగ్గించి నిల్వ ః.... 8–9శాతం తగ్గిన పత్తిని గోనె సంచులలో తొక్కి తేమ తగలని చోట నిల్వ చేయాలి.మంచి ధర వచ్చినప్పుడు మార్కెట్లో విక్రయించవచ్చు.

## నేడు సీపీఎం మండల మహాసభ

*కారేపల్లి: నవంబర్ 9 ప్రభాతవార్త*

సీపీఐ(ఎం) సింగరేణి మండల 9వ మహాసభకు కారేపల్లి ముస్తాబైంది. ఆదివారం జరగనున్న మహాసభలు మండల కేంద్రంలోని జరుగుతుండటంతో కార్యకర్తలు నాయకులు కారేపల్లిలో ఎర్రతోరణాలు, ఎర్రజెండాలతో అలంకరణ చేశారు. డివైడర్ల వెంట ఎర్రతోరణాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. మహాసభలను దమ్మాలపాటి వెంకటేశ్వర్లునగర్లో భూక్య జగ్యా, రేపాకుల లాలయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు దానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. ఈ మహాసభలలో నిర్మాణాత్మక చర్చలు ఉంటాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వాటితో ప్రజలు పడుతున్న బాధలను చర్చించి ప్రజాపోరాటాల రూపకల్పన జరుగుతుందన్నారు. పాలకులు మారుతున్న ప్రజల సమస్యలు పరిష్కారం కావటం లేదన్నారు. రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వానికి ఏడాది గడువు ముగుస్తుందని, ఇక ప్రజల సమస్యలపై పోరాటాలు ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ విధానాలు సమాజంలో అంతరాలను పెంచుతుందన్నారు. పాలకుల తీరుపై మహాసభలో ముఖ్యఅతిధులు దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు తలారి దేవప్రకాష్ దాసరి మల్లయ్య బానోత్ బన్సీలాల్ మురళి రణధీర్ కృష్ణ చందర్ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ప్రారంభమైన కులగణన సర్వే

*వైరా, నవంబర్09,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక ఉపాధి కులగణన సర్వేలో భాగంగా వైరాలోనేడు అధికారికంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించడం జరిగింది కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులు మండల రెవెన్యూ అధికారి కెవి.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏఎస్వో మీరాబి తదితరులు సర్వే నిర్వహించారు. 13వ వార్డు నందలి 14వ బ్లాక్ ఎన్యుమరేటర్ పెనుగొండ ఉపేంద్రరావు చేస్తున్న విధానాన్ని పరిశీలించి సర్వే వేగవంతం కావడానికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, వైష్ణవి, తిరుపతమ్మ ప్రజలు పాల్గొని తమ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం

*వైరా, నవంబర్09,ప్రభాతవార్త:*




వైరా లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో డిప్లొమా చదువుతున్న విద్యార్థిని కోడూరి వైష్ణవికి రూ.16వేలను ఫీజులు నిమిత్తం వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా సాయినగర్లో ఉన్న సాయి మదిరంలో అందించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ పై చదువులు నిమిత్తం విద్యార్థిని, విద్యార్థులకు క్లబ్ ద్వారా సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించామని తెలిపారు. తల్లిదండ్రుల కలలు నెరవేరాలంటే విద్యార్థులు చదువుల్లో రాణించి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు,జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దావూద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు, నవంబర్ 09, (ప్రభాతవార్త**

మృతిచెందిన హోంగార్డ్ దావూద్ కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ నాయకులు లక్కినేని రమేష్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దామాల రాజు, ఉబ్బన ఏసుబాబు, మాజీ వార్డు మెంబర్ అప్రోచ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం



**మహబూబాబాద్ రూరల్,నవంబర్9,(ప్రభాతవార్త:**

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుదామని సిపిఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మండలం వి.ఎస్ లక్ష్మీపురంలో బట్టు అంజయ్య స్థూపం వద్ద సీనియర్ నాయకులు కొండ నర్సయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొత్తపల్లి రవి మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 9వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గత ఎన్నికలకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. దేశంలో పెరిగిపోతున్న పేదరికం, నిరుద్యోగం, ఆకలిచావులు, వలసలను నిరోధించాల్సిన బిజెపి ప్రభుత్వం వాటిని గాలికొదిలేసిందన్నారు. వర్గపోరాటాలను చేసి పేదల రాజ్యాన్ని స్థాపించడం కోసం అమరవీరుల స్ఫూర్తితో ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పైండ్ల యాకయ్య, వెంకటేశ్వర్లు, కొండ నర్సయ్య, వెంకన్న, మురళయ్య, మధు, ధనుంజయ, మంకయ్య, మంగమ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# కందికొండ జాతర పనులను పరిశీలించిన కలెక్టర్

**కురవి,నవంబర్9,(ప్రభాతవార్త:**

కార్తీకమాసం సందర్భంగా మండంలోని కందికొండలో జరుగు జాతర



పనులను శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు సౌకర్యవంతంగా జాతర నిర్వహించేందుకు పంచాయతీరాజ్, వైద్యఆరోగ్యశాఖ, రెవెన్యూ తదితర అన్ని విభాగాల సిబ్బంది పనిచేయాలని సూచించారు. రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలని, పార్కింగ్ స్థలం వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నిఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ వెంట కురవి మండల ప్రత్యేక అధికారి నర్సింహస్వామి, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపిడివో వీరబాబు, సంబందిత ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేలో ఎన్యుమరేటర్లదే కీలక పాత్ర - అర్థం కాకుంటే నాకు ఫోన్ చేయండి..

*- ఎన్యుమరేటర్లకు కల్లూరు ఆర్డిఓ రాజేందర్ గౌడ్*



**తల్లాడ, నవంబర్ 09, (ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేలో ఎన్యుమరేటర్లదే కీలక పాత్ర అని కల్లూరు ఆర్డిఓ రాజేందర్ గౌడ్ అన్నారు. శనివారం మల్లారం గ్రామంలో సర్వే తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన దరఖాస్తు ఫారంలో లబ్దిదారులు ఇచ్చిన సమాచారాన్ని తప్పులులేక ఎన్యుమరేటర్లు నింపాలని, ఒక వేళ ఎన్యుమరేటర్లకు అర్థం కాకపోతే తనకు నేరుగా ఫోన్ చేసినా వివరాలు వెల్లడిస్తానని భరోసా ఇచ్చారు. దీనికి తోడు ఓ యాప్ కూడా వచ్చిందని, అవసరమైతే దాన్ని కూడా సద్వినియోగం చేసుకుని కార్యక్రమంలో కీలకంగా భాగస్వాములు కావాలని కోరారు. సూపర్‌వైజర్లు, మండల స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు సర్వే తీరును పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, సూపర్‌వైజర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, కోటయ్య, పంచాయితీ కార్యదర్శి సిద్దిఖ్ మియా, డీలర్ పూనాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదును పరిశీలించిన ఆర్డిఓ

**తల్లాడ, నవంబర్ 09, (ప్రభాతవార్త**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌ను కల్లూరు ఆర్డిఓ రాజేందర్ గౌడ్ పరిశీలించారు. తల్లాడ, నూతనకల్ గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. బీఎల్వోలు తప్పనిసరిగా సాయంత్రం గం. 4.00ల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండి ఓటర్ నమోదుకు సంబంధించి దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. వనజ, గిర్దావర్లు భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణి



**తల్లాడ, నవంబర్ 09, (ప్రభాతవార్త**

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన కాంపెల్లి ముత్తయ్యకు బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కొన్ని నెలల క్రితం సెంట్రింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందపడితే నడుములు పడిపోవడంతో విషయం తెలుసుకున్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ శనివారం కుటుంబాన్ని పరామర్శించి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, సేవా సమితి సభ్యులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, బోనాసి శ్రీనివాసరావు తదితరులున్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# శ్రీ నీలాద్రీశ్వరుణ్ణి దర్శించుకున్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి



**పెనుబల్లి, నవంబర్ 09, (ప్రభాతవార్త**

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పెనుబల్లి మండల పరిధిలోని నీలాద్రిలో గల శ్రీ నీలాద్రీశ్వరస్వామి ఆలయాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది వారికి పూర్ణకుంభంతో ఎదురేగి స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నీలాద్రి ఆలయ ఈఓ, నీలాద్రి ఆలయ చైర్మన్ చిన్న నరసింహారావు, పెనుబల్లి మండల, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించినందుకు దయానంద్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



**పెనుబల్లి, నవంబర్ 09, (ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాత కారాయిగూడెం గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే బ్రిడ్జి వలన రైతులు తమ పొలాల్లోకి వెళ్ళటానికి ఇబ్బందులు ఏర్పడిన కారణంగా సమస్య పరిష్కారం కోసం రైతులు చేస్తున్న ధర్నాలో శనివారం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పాల్గొని రైతుల సమస్య తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రీన్‌ఫీల్డ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యను వివరించి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు దయానంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పొదుపుతోనే సాధ్యం

**-ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దెల జాన్**

**మరిపెడ,నవంబర్9,(ప్రభాతవార్త:**

ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపుతోనే సాధ్యమవుతుందని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దెల జాన్ అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు, రైతులకు పొదుపునంఘాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు, లింగభేదం లేకుండా మహిళలు, రైతులు, కార్మికులు, కూలీలు తదితర రంగాల్లో



ఉన్నవారందరూ పొదుపుచేసుకొని సంఘాలుగా ఏర్పడి ధీమాగా ఉండాలన్నారు. ప్రస్తుత కాలంలో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల్లో పొదుపు ఎంతో అవసరం అన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ప్రజా సమస్యలు తెలుసుకున్న అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి



**కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ప్రజా పాలన కార్యక్రమాన్నిశనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్దానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా పలువురు గోపాల్‌రెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు.ఆయా సమస్యలను స్దానిక ఎమ్మెల్యే,మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,భట్టు నాను,భట్టు పెంట్యా తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట మార్గంలో ఎందరో అమరులైయ్యారు....



**కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**
సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో అమరవీరుల వారోత్స వాలనుశనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్ నాయకులు కోలా అప్పారావు జెండాను ఎగురవేశారు.అనంతరం ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం సాయుధ పోరాట పంథా మార్గంలో పనిచేసి అనేక మంది అమరులు అయ్యారని చెప్పారు.ఈ కార్యక్రమంలోనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 11 నుంచి కామేపల్లిలో కార్తీక ఏకాదశి మహోత్సవాలు





**కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**
ఈ నెల 11 నుండి కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి సహిత ఇష్టకామేశ్వరిస్వామి దేవాలయంలో కార్తీక ఏకాదశి మహోత్స వాలు జరుగు నున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిపర్తి శివాజి శనివారం తెలిపారు.నిత్యం కార్తీకమాసం నెల రోజులు జరిగే నిత్యాభిషేకాలతో పాటు ఏకాదశి 11వ,తేదీన ఆలయంలో శివనామ ఏకాహం సంకీర్తన, 12న హారే రామ నామ సంకీర్తన ఏకాహం జరుగుతాయని,ఆయలంలో ప్రత్యేక పూజలు,పంచామృత అభిషేకాలు,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.13న రామకృష్ణాపురం సువర్చల సహిత ఆభయాంజనేయస్వామి దేవాలయంలో హారే రామ సంకీర్తన ఏకాహం జరుగుతున్నట్లు తెలిపారు. శివాలయంలో జరిగే అభిషేక పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా శివాజీ విజ్ఞప్తి చేశారు.అదే విధంగా భగవన్నామ సంకీర్తనలో సైతం పాల్గొనవల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కె ట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ధాన్యం మద్దతు ధరను రైతులు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. డిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొత్తకొత్తూరు గ్రామం నందు శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన చెప్పారు. అందులో భాగంగానే రైతు భరోసా, రుణమాఫీతో పాటు పండించిన పంట ఉత్పత్తులకు తగిన మద్దతు ధరను చెల్లిస్తు రైతాంగాన్ని ఆదుకుంటుందని ఆయన అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కొత్తకొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, డిసిఎంఎస్ నేలకొండపల్లి సూపర్‌వైజర్ శివ, గోపి, నవీన్, రైతులు కుక్కల హనుమంతరావు, రావెళ్ళ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## నేటి ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**
ఈ నెల 10వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాయం నందు అమరజీవి నూతక్కి గంగాధరరావు (ఎన్‌జిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగనున్న నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌లతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలను అందించనున్నారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంలో ఎముకలు, కీళ్ళ వ్యాధి నిపుణులు డాక్టర్ మేదరమెట్ల అనీల్‌కుమార్, ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్ రోగులకు వైద్య సేవలను అందిస్తారని చెప్పారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వైద్య శిభిరంకు రావాలన్నారు. బిపి, షుగర్ వ్యాధి రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 6గంటల నుంచి ఉదయం 10గంటల వరకు మాత్రమే ఉచిత వైద్య శిభిరం జరుగుతుందని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింతగా అందుబాటులోకి తీసుకు రావాలనే సేవా దృక్పదంతో నెల నెల వైద్య శిభిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. మరింత సమాచారం కోసం ఈ క్రింది సెల్ నెంబర్‌లు 9490098225, లేదా 9030897480, లేదా 9949592544, లేదా 9110364581 లను సంప్రదించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కమిటి సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు, వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి తీత నిల్వలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**



– నాణ్యత ప్రమాణాలు ః...జన్యు, వాతావ రణ ప్రభావం....పత్తి నాణ్యతకు జన్యు, వాతావరణపరిస్దితులు, పోషకాల యాజమా న్యం, చీడపీడల ప్రభావం ఉంది. –పత్తి లక్షణా లు ః.... పింజ పొడవు, గట్టితనం, మృదు త్వం, పరిపక్వత వంటి లక్షణాలు కూడా పత్తి రకం ఆధారంగా మారుతాయి.మార్కెట్‌లో మంచి ధర లభించే రకాలను ఎంచుకోవడం మంచిది. – మంచి ధరకు మెళకువలు ః.... తేమ శాతం 10లోపు ఉన్న పత్తి మార్కెట్‌లో మంచి ధర పొందే అవకాశం ఉంటుం ది.మార్కెట్ ధర అనుకూలంగా ఉన్నప్పుడు నిల్వ చేసిన పత్తిని విక్రయించవచ్చు.ఈ సూచనలు పాటించడం ద్వారా రైతులు నాణ్యమైన పత్తి పండించి, మంచి ధరను పొందవచ్చునని ఏవో తారాదేవి కోరారు..

## ఇంటింటి సర్వేను పరిశీలించిన ఎంపీడీవో, ఎంపీవో



**కూసుమంచి, నవంబర్ 9(ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలంలోని గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. శనివారం మండల కేంద్రంలో జరిగిన సర్వేను ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీవో రాంచద్రరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు కుటుంబ సమగ్ర సమాచారం తప్పులు దొర్లకుండా నమోదు చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా 163 బ్లాకులు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం 149 మంది ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు 14 మంది కేటాయించినట్లు తెలిపారు. సర్వే టీంకు గ్రామాలలో ప్రతిఒక్కరు సహకరించి వివరాలు తెలియజేయాలన్నారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతా పుస్తకాలు, భూమి వివరాలు తెలిపే పాస్ పుస్తకాలు దగ్గర పెట్టుకుని ఎన్యూమరేటర్లు తమ ఇంటికి రాగానే వారికి సహకరించి వివరాలు తెలియజేయాలని కోరారు. మండల వ్యాప్తంగా మొత్తం 20836 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉందని తెలిపారు. శనివారం మొదటి రోజు మండల వ్యాప్తంగా 597 కుటుంబాలను సర్వే చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాంచదర్ రావు, ఎన్యూమరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్‌ల నమోదులో తప్పులు లేకుండా చూడాలి

**నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**



కొత్త ఓటర్‌ల నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి వెల్లడించారు. 2025 ప్రత్యేక సవరణల ఓటర్ల నమోదు విషయమై శనివారం నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, పైనంపల్లి గ్రామాలలో జరిగిన బూత్ లెవల్ బిఎల్‌వోల సమావేశంకు ఆమె హాజరైనారు. కొత్త ఓటర్‌ల దరఖాస్తుల నమోదు తీరును ఆమె పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఆరై ఆలస్యం మధుసూదనరావు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించండి



**నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు అందరు స్వచ్ఛందంగా సహకరించాలని అనాసాగరం, నాచేపల్లి, నేలకొండపల్లి గ్రామాల సూపర్‌వైజర్ గురవయ్య వెల్లడించారు. శనివారం ఆయా గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వేను ఆయన నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేను ప్రజలు అందరు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. సర్వే కోసం వచ్చిన నిర్వాహకులకు ప్రజలు కచ్చితమైన సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్‌లు గోపి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి**

**కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయం నుండి సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి**



**ఖమ్మం బ్యూరో నవంబర్ 9, ప్రభాత వార్త :** హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమగ్ర కుటుంబ సర్వే నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉపముఖ్యమంత్రి, సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, అధికారులను, ఎన్యూమరేటర్లను అభినందించారు. కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ ప్రక్రియకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. సర్వే ప్రక్రియపై యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నదని తెలిపారు. ఇంటింటి సమగ్ర సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని ఆయన అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, వెంటనే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ, సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లోని మొత్తం అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ బాధ్యులు సూపర్ చెక్ చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ లో సిపిఓ ఏ. శ్రీనివాస్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం డివిజనల్ పంచాయితీ అధికారి రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో సీఎం రేవంత్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు తాత మధు ఫిర్యాదు**



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్‌కు చెందిన నేతలు శనివారం ఖమ్మం రెండో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై అనుచితమైన అవమానకరమైన అభ్యంతర వ్యాఖ్యలు చేశారంటూ ఖమ్మం రెండో టౌన్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులోని అంశాలు ఇలా ఉన్నాయి.. కేసీఆర్‌ను అవమానపర్చే విధంగానూ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయడంతో పాటు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా మూసీ పాదయాత్ర సందర్భంగా జరిగిన సభలో కేసీఆర్‌ను ఉద్దేశించి మూసి మురికిలో చస్తావ్, కుక్కచావు చస్తావ్ చంద్రశేఖర్‌రావు అంటూ వ్యక్తిగత దూషణకు దిగారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాభివృద్దిలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌పై ఉద్దేశ్య పూర్వకంగా ఈ ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. వ్యక్తిగత దూషణలతో పాటు సభ్యసంస్కారం తలదించుకునేలా కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆయనపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని ఖమ్మం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పట్టణాధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సామినేని హరిప్రసాద్, శీలంశెట్టి వీరభద్రం, ఉన్నం బ్రహ్మయ్యలు ఉన్నారు.

అనంతరం ఖమ్మం రెండో టౌన్ సిఐ బాలకృష్ణ ఈ విషయంపై వివరిస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని ఆ ఫిర్యాదును పరిశీలిస్తున్నట్లు తెలిపారు.



# రేఖపల్లిలో ఎన్‌కౌంటర్


**ముగ్గురు మావోయిస్టులు మృతి**

**వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజి డిఐజీ సుందర్ రాజ్**

**చర్ల : ప్రభాతవార్త :** చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బాసగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని రేఖపల్లి కోమటిపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టులు ( పిఎల్ జిఏ ) బెటాలియన్ సభ్యులకు సిఆర్ సీ కంపెనీ మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గరు మావోయిస్టులు మృతిచెందారని బస్తర్ రేంజి డిఐజీ సుందర్ రాజ్ శనివారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో పిఎల్ జిఏ ప్లాటూన్ నెంబర్ 10వ కంపెనీకి చెందిన జోగా మాద్వి ( డివిసి) మెంబర్ తో సహ ముగ్గరు మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిపారు.ఘటనా స్థలం నుండి ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ స్నిప్పర్ ఆయుధం 12 బోర్ గన్ మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కాగా ఈ ఎదురు కాల్పుల్లో మరింత మంది మావోయిస్టులు చనిపోయే అవకాశం ఉందన్నారు.జాయింట్ ఆపరేషన్ లో డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా సిఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయని అన్నారు.

# కృత్రిమ మేధస్సుపై ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా తరగుతులు

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 9, ప్రభాతవార్త:**



స్థానిక న్యూఇరా పాఠశాలలోని ఉపాధ్యాయులకు కృత్రిమ మేధస్సు పై అవగాహన కోసం శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ ఎ.ఐ.నిపుణులు పి.శివసాయికుమార్ అనేక అంశాలపై అవగాహన కల్పించారు. కృత్రిమ మేధస్సు ప్రిడిక్టివ్ అనలిటిక్స్‌లో అత్యంత సాధారణ ఉపయోగాలలో ఒకటి అని, వృత్తిపరమైన ప్రపంచంలో ఎ.ఐ మానవ జీవితాలను చాలా సులభతరం చేసింది అని, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఎ.ఐను ఉపయోగించి సులభంగా ప్రశ్నాపత్రాల తయారి విధానం ఇలాంటి అనేక విషయాలపై సుదీర్ఘంగా అనేక అంశాలను తెలియజేశారు. విద్యలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన రోబోటిక్స్ గత కొన్ని సంవత్సరాలుగా పెరిగాయి. ఇది ఇప్పుడు విద్యలో సహాయం చేయడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు భద్రతను మెరుగుపర్చుడానికి చూడవచ్చు. ఎ.ఐ యొక్క ప్రస్తుత అభివృద్ధితో, విద్యలో రోబోటిక్స్ అనివార్యం, విద్యార్థులు ఉపాధ్యాయులు ఇద్దరికీ నేర్చుకునేందుకు రోబోలు అద్భుతమైన వనరుగా ఉంటాయి. విసుగు చెందకుండా ఒక అంశాన్ని లోతుగా అన్వేషించడానికి ఒక మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరెక్టర్ డా.పి.భూమేశ్వరరావు, అకడమిక్ క్వాలిటి మేనేజర్ జి.గోపాలకృష్ణ పాల్గొన్నారు.